

## బోనమెత్తిన చిన్నారులు



9లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 16, జులై 2023 16 పేజీలు







## చిరుద్యోగుల జీవితాలతో..

# చెలగాటం

### నమ్మించారు... ముంచేశారు...!

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం డివిజన్ గిరిజన కార్పొరేషన్ (జీసీసీ డీఎం) పరిధిలో పనిచేస్తున్న 16 మంది గిరిజన ఉద్యోగులకు 11 నెలలుగా జీత భత్యాలు లేక ఆకలితో అలమటిస్తూ జీవనం కొనసాగిస్తున్న ఘటన చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ అధికారి (వీఆర్వో) వ్యవస్థను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అట్టి ఉద్యోగులను సుదీర్ఘ కాలం తరువాత వివిధ ప్రభుత్వ శాఖలకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా 241 మంది విఆర్వోలను జిల్లాలోని విద్య, వైద్య, ట్రైబల్ వెల్ఫేర్,

2లో..

- కలెక్టర్ సారూ.. మా బతుకులతో ఆటలా ..?
- ఆర్థికశాఖ ఉత్తర్వులను పట్టించుకోని ఐటిడిఏ పీవో ..?
- 11 నెలలుగా జీత భత్యంలేని ధీనగాధ
- సవతితల్లి ప్రేమ చూపిస్తున్న టీఎస్‌జీసీసీ
- నాడు పురస్కారాలు నేడు పస్తులు
- 16మంది (విఆర్వోల) టీఎస్‌జీసీసీ గిరిజన ఉద్యోగుల ఆవేదన
- మరో 24 మంది మాజీ వీఆర్వోలకు ఇదే పరిస్థితి







- భూదాన భూములను ఆక్రమించిన 4వేల మంది పేదలు
- 61 ఎకరాల్లో గుడిసెల నిర్మాణం
- భారీగా మోహరించి ఖాళీ చేయించిన పోలీస్ యంత్రాంగం

## ఖమ్మంలో..

# ఉద్రిక్తత

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :** ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల పరిధిలోని భూదాన భూములను పేదలు శనివారం ఆక్రమించుకున్నారు. దీంతో ఆ ప్రాంతంలో పోలీసులు భారీ సంఖ్యలో మోహరించి గుడిసెలను తొలగించారు. ఈ క్రమంలో పోలీసులకు, గుడిసె వాసులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుని ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వేలాది మంది నిరుపేద బాధితులు భూదాన భూములపై గుడిసెలు వేశారు. దాదాపు వెయ్యి కుటుంబాలకు పైగా బాధితులు తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమయ్యారు. ఒక్కసారిగా వేలాది మంది ప్రజలు ఆక్రమించుకోవడంతో పెద్ద ఎత్తున పోలీస్ యంత్రాంగం అక్కడికి చేరుకుంది.

2లో...







### భూదాన భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

- ఆక్రమణలు ప్రోత్సహిస్తే పీడీ యాక్ట్ నమోదు
- దళారుల మాటలు ప్రజలు నమ్మొద్దు
- జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



16లో...

## బాధ్యతలు స్వీకరించిన భద్రాద్రి జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల




16లో...

## విద్యా సంస్థల్లో ర్యాగింగ్‌ను నిషేధించాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి

# చిరుద్యోగుల జీవితాలతో చెలగాటం

(మొదటి పేజీ తరువాయి..)

సోషల్ వెల్ఫేర్, బీసీ కార్పొరేషన్, ఐసీడీఎస్ వంటి శాఖలలో ఎల్‌డీసీ క్యాడర్‌లో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాకుండా ఖమ్మం జిల్లాలోని కొంతమంది విఆర్‌వోలను కూడా అక్కడ వివిధ శాఖల్లో సర్దుబాటు చేయగా మిగిలిన వారిని భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు బదిలీ చేశారు. అందులో 16 మందిని కార్పొరేషన్‌లకు, 36 మందిని సొసైటీలకు కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ అనుదీప్, భద్రాచలం ఐటీడీఏ పీవో జూలై నెలలో ఉత్తర్వులు జారీ చేశారు. ది.02.08.2022న 52 మంది వీఆర్‌వోలకు వ్యక్తిగతంగా బదిలీ ఉత్తర్వులు అందజేసిన సందర్భంగా అట్టి నియామకాలను వ్యతిరేకిస్తూ వీఆర్‌వోలు ఆందోళనకు దిగారు. అట్టి సమయంలో సుమారు 1998 నుండి రెవెన్యూ శాఖలో వీఆర్‌వోలుగా పనిచేస్తున్నామని, అట్టి ప్రభుత్వ ఉద్యోగులను తీసుకువచ్చి కార్పొరేషన్‌లో, సొసైటీల్లో నియమించడం భావ్యం కాదని, మా జీవితాలతో చెలగాటం ఆడవద్దని ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లిస్తూ ప్రత్యక్ష ప్రభుత్వ వ్యవస్థ ద్వారా పొందే ప్రతి బెన్‌ఫిట్ కలుగ చేసే విధంగా మా నియామకాలు ఉండాలని కోరారు. ఆ సందర్భంగా కలెక్టర్, ఐటిడిఏ పీవో వారి విజ్ఞప్తిని అర్థం చేసుకుని తప్పనిసరిగా ట్రెజరీ ద్వారానే జీతాలు చెల్లింపులు ఉంటాయని, మీకు ఎటువంటి నష్టం వాటిల్లదని నచ్చచెప్పి కార్పొరేషన్ సొసైటీ శాఖలలో నియమకాలు అందజేశారు. కానీ ఆనాటి కలెక్టర్, ఐటిడిఏ పీవోల వాగ్ధానాలు వాస్తవికతకు విరుద్ధంగా ఉన్నాయని, మమ్మల్ని నమ్మించి ముంచేశారని, మా జీవితాలతో చెలగాటం ఆడారని, గత 11 నెలల నుండి జీతభత్యాలు లేక పస్తులుంటున్నామని జీసీసీఎంఎస్‌లో పనిచేస్తున్న మాజీ వీఆర్‌వోలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగు నెలల నుండి కలెక్టర్ కార్యాలయం చుట్టూ కాళ్ళు అరిగేలా తిరుగుతున్నా మా చేతుల్లో ఏమీ లేదని ప్రభుత్వ ప్రధాన కార్యాలయం నుండి వచ్చిన నిబంధనల ప్రకారమే మిమ్మల్ని కార్పొరేషన్‌లో సర్దుబాటు చేయడం జరిగిందని, కార్పొరేషన్ నిబంధనల ప్రకారమే జీతభత్యాలు తీసుకోవాలని నాడు ఒక మాట .. నేడు ఇంకో మాట సాక్షాత్తు జిల్లా కలెక్టర్‌నే మాట్లాడుతుంటే మా గోడు ఎవరికి చెప్పుకోవాలని ఆవేదన చెందుతున్నారు.

**-ఆర్థికశాఖ ఉత్తర్వులను పట్టించుకోని ఐటిడిఏ పీవో ..?**

భద్రాచలం గిరిజన కార్పొరేషన్ డివిజన్ కార్యాలయంలో పనిచేస్తున్న 16 మంది మాజీ వీఆర్‌వోలు జీతభత్యాలపై జరిగిన అన్యాయాన్ని తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి అర్జీ చేసుకోగా స్పందించిన ఆర్థిక శాఖ కార్యదర్శి 23.07.2022న జీవోఎంఎస్ నెం.121 ద్వారా టీఎస్‌జీసీసీ లిమిటెడ్‌కు ప్రత్యేక గ్రాంట్ అందుబాటులో లేని కారణంగా టీఎస్‌జీసీసీలో పనిచేస్తున్న 16 మంది వీఆర్‌వోల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేయడం అయినది. వీఆర్‌వోలకు తక్షణమే ఐటిడిఏ పీవో భద్రాచలం వారు రూ.21,18,267లను విడుదల చేసి ట్రెజరీ నుండి జీతభత్యాలు చెల్లించాలని ఆదేశించారు. ప్రత్యక్ష ప్రభుత్వ వ్యవస్థ విధానంలో ట్రెజరీ (పద్దు 010 ఎనెక్సర్ 47) ద్వారా జీతాలు చెల్లించే వరకు ప్రతి నెల ఐటిడిఏ పీవో అడ్వాన్‌గా జీతభత్యాలు చెల్లించాలని ఆదేశించారు. కానీ ఆ మూడు నెలల అడ్వాన్స్ తప్ప నేటి వరకు మరొక్క రూపాయి కూడా జీతం చెల్లించిన పాపాన పోలేదని, ఆర్థిక శాఖ ఇచ్చిన ఉత్తర్వులను కూడా అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-సవతితల్లి ప్రేమ చూపిస్తున్న టీఎస్‌జీసీసీ**

భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలోని ట్రైబల్ వెల్ఫేర్‌కు బదలాయించబడిన వీఆర్‌వోల్లో 16 మందిని భద్రాచలం డివిజన్ గిరిజన కార్పొరేషన్‌లో నియామకాలు కల్పిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను పై అధికారుల ఆదేశాలతో ఉద్యోగంలో చేరిన వీఆర్‌వోలకు ఆది నుండి అన్యాయం జరుగుతూనే ఉన్నదని వీఆర్‌వో వెంకటమ్మ ఆరోపిస్తున్నది. నియామకం సమయంలో జూనియర్ అసిస్టెంట్ క్యాడర్‌లో పనిచేపించుకుంటామని డివిజన్ కార్యాలయంలో జీతాలు చెల్లిస్తామని చెప్పి నేడు జీసీసీలో భాగమైన గిరిజన ప్రైమరీ మార్కెటింగ్ సొసైటీలో సేల్స్‌మెన్‌గా నియమించారని అన్నారు. తను మణుగూరు బ్రాంచ్ నందు నెలంతా పనిచేసి జీతం అడిగితే బడ్జెట్ లేదని, 60 శాతం మాత్రమే చెల్లిస్తామని మిగిలిన 40 శాతం వ్యాపారం ద్వారా లాభాలు వచ్చాక ఇస్తామని మణుగూరు జీసీసీఎంఎస్ బ్రాంచ్ మేనేజర్ అంటున్నారని ఆవేదన చెందారు. డివిజన్ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులకు పూర్తి స్థాయి జీతం చెల్లిస్తూ డివిజన్ కార్యాలయం ఆధీనంలో ఉండే బ్రాంచ్ కార్యాలయంలోని ఉద్యోగులకు దశల వారీగా జీతాలు చెల్లించడం, మా పై సవతి తల్లి ప్రేమ చూపడమేనని వెంకటమ్మ ఆవేదన వ్యక్తం చేసింది.

**-నాడు పురస్కారాలు నేడు పస్తులు**

1998వ సంవత్సరం నుండి రెవెన్యూ శాఖలో గ్రామ రెవెన్యూ అధికారిగా శక్తివంచన లేకుండా పనిచేశామని, నాడు మా పనితీరును మెచ్చుకుని సాక్షాత్తు జిల్లా కలెక్టర్ అనుదీప్ చేతులమీదుగానే ఉత్తమ పురస్కారాలను అందజేశారని వెంకటమ్మ అన్నారు. నేడు అదే అధికారుల నిర్ణయాలతో పస్తులుంటూ కుటుంబాలను పోషించుకోలేక సమాజంలో ఆర్థిక ఇబ్బందులతో మర్యాద కోల్పోయి అవమానాలు ఎదుర్కొంటున్నామని, మాకు ఈ జీవితం గడిపే కన్నా .. ఆకలి చావులే శరణ్యం అని మా పరిస్థితిని అర్థం చేసుకుని న్యాయం చేయకుంటే సాక్షాత్తు జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో కార్యాలయాల ముందు మా నిరసన తెలియజేస్తామని వీఆర్‌వో వెంకటమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.

**-మరో 24 మంది మాజీ వీఆర్‌వోలకు ఇదే పరిస్థితి**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ట్రైబల్ వెల్ఫేర్, గురుకుల సొసైటీల్లో పనిచేస్తున్న 24 మంది విఆర్‌వోలు పరిస్థితి ఇదే విధంగా ఉంది. వీరికి ప్రతి నెల సొసైటీల ద్వారా జీతభత్యాలు కల్పిస్తున్నారు కానీ ప్రత్యక్ష ప్రభుత్వ వ్యవస్థ మాదిరిగా జీపీఎఫ్, సీపీఎఫ్, టీఎస్‌జీఎల్‌ఐ సౌకర్యాలు కానీ, కారుణ్య నియామకాలు కానీ పిల్లల ఆరోగ్యం, చదువులకు సంబంధించిన రాయితీలు కానీ పెన్షన్ సౌకర్యం కానీ వర్తించడం లేదని అదేవిధంగా సీనియార్టీ నిబంధనల ప్రకారం వర్తించు ప్రమోషన్‌లను, నెలవారీ జీత భద్రత వంటివి కోల్పోయామని, ఇవన్నీ హక్కులను కల్పిస్తూ ట్రెజరీ ద్వారా జీతభత్యాలు కల్పించాలని కోరుతున్నారు.

గిరిజన కార్పొరేషన్‌లో జీతాల చెల్లింపులపై జరుగుతున్న ఆరోపణల గురించి భద్రాచలం డీఎం జీసీసీ విజయ్‌కుమార్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా … గిరిజన కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల ప్రతి ఒక్కరికి నూరు శాతం జీతాలు చెల్లిస్తున్నామని, డివిజన్ కార్యాలయం పరిధిలో ఉన్నటువంటి బ్రాంచీలు పనిచేస్తున్న ఉద్యోగులు కార్పొరేషన్ పరిధిలోకి వస్తారని, జీపీ సీఎంఎస్‌లో పనిచేసే ప్రతి ఉద్యోగి కార్పొరేషన్‌నే అభివృద్ధి చేసుకుంటూ లాభాలు దిశగా పయనించాలని, మిగులు బడ్జెట్‌లో ఉన్న బ్రాంచీలలో నూరు శాతం జీతాలు ఇవ్వడం జరుగుతుందని, లోటు బడ్జెట్‌లో ఉన్న బ్రాంచీల్లో 60 శాతం జీతాలు మొదటి దశగా చెల్లించబడునని, అనంతరం వ్యాపార కార్యకలాపాలు చేసి మిగులు బడ్జెట్‌లోకి తీసుకువచ్చిన తరువాత మిగిలిన 40 శాతం జీతాలు ఇవ్వబడునని తెలియజేశారు. అయితే వీఆర్‌వో వ్యవస్థ నుండి వచ్చిన 16 మంది ఉద్యోగులు జీతాలు ట్రెజరీ ద్వారా చెల్లించమని కోరారని, అది మా పరిధిలో లేనిదని సాధ్యమైనంత వరకు వారికి నూరు శాతం జీతాలు చెల్లించడం జరుగుతుందని తెలియజేశారు.

# ఖమ్మంలో ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి..)

ఇందుకు సంబంధించిన వివరాలు పరిశీలిస్తే 2014లో ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల పరిధిలోని 147,148,149 సర్వే నెంబర్లలో దాదాపు 62 ఎకరాల విస్తీర్ణంలో భూదాన భూములున్నాయి. ఈ భూములు తమవి అంటూ ఆ ఏడాది కొందరు బాధితులు భూదాన కమిషన్‌కు, చైర్మన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆనాడు సంబంధిత అధికారులు పూర్తి విచారణ నిర్వహించి భూదాన భూములపై పేదలకు హక్కులు కల్పించాలని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. అప్పటి నుండి అనేక సార్లు సంబంధిత ప్రజలు అటు హైకోర్టును, ఇటు జిల్లా ఉన్నతాధికారులను అనేకమార్లు కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ క్రమంలో జిలాన అధికార యంత్రాంగం నుంచి సరైన స్పందన లభించకపోవడంతో 2018 డిసెంబర్ 15న 31 ఎకరాల్లో వెయ్యి కుటుంబాల వారు ఇల్లు నిర్మించుకున్నారు. అయితే ఇండ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ వీరికి కనీస సౌకర్యాలు కలగలేదు. ఈ నేపథ్యంలో సంబంధిత బాధితులు హైకోర్టును ఆశ్రయించారు. అయితే 2019 సెప్టెంబర్ నెలలో ఇక్కడ నివాసం ఏర్పరచుకున్న ప్రజలందరికీ మౌలిక సదుపాయాలు కల్పించాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయినప్పటికీ ఇక్కడ ప్రజలకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించలేదు. తాజాగా శనివారం మరో 31 ఎకరాల్లో వెయ్యి కుటుంబాల వారు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆ భూముల్లో గుడిసెలు వేయడం ప్రారంభించారు. ఈ భూములపై తమకు పూర్తి హక్కులు ఉన్నాయని హైకోర్టు నుంచి కూడా తమకు ఆదేశాలు ఉన్నాయని చెబుతున్నారు. తాము గుడిసెలు వేసుకుంటే రెవెన్యూ అధికారులు రానప్పటికీ, పోలీసులు ఇంత పెద్ద ఎత్తున ఇక్కడికి రావడంపై ప్రశ్నిస్తున్నారు. ఈ భూములపై ప్రభుత్వం తమకు అన్ని రకాల వసతులు కల్పించేంత వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని అవసరమైతే ప్రాణ త్యాగానికైనా సిద్ధపడతామంటూ బాధితులు వాపోతున్నారు. ఒక్కసారిగా వేలాది మంది ప్రజలు ఈ ప్రాంతానికి రావడంతో పోలీసులు పెద్ద ఎత్తున చేరుకుని ఆ ప్రాంతాన్ని ఖాళీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. జిల్లా అధికార యంత్రంగం మాత్రం ఈ భూములపై పూర్తి స్థాయి వివరణ మాత్రం ఇవ్వడం లేదు.

గుడిసెల తొలగింపు

ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల పరిధిలోని భూదాన భూములపై పేదలు వేసుకున్న గుడిసెలను పోలీసులు తొలగించారు. శనివారం వేలాది మంది పేదలు భూదాన భూముల్లో గుడిసెలు వేసుకోవడంతో పోలీసు యంత్రాంగం పెద్ద ఎత్తున చేరుకుని గుడిసెలను తొలగించారు. ఈ సందర్భంగా పేదలకు పోలీసు యంత్రాంగం మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలీసులు యంత్రాల సహాయంతో గుడిసెలను నేలమట్టం చేశారు. బలవంతంగా అక్కడ పేదలను ఖాళీ చేయించారు.

**భూదాన భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు**
**ఆక్రమణలు ప్రోత్సహిస్తే పీడీ యాక్ట్ నమోదు**
**దళారుల మాటలు ప్రజలు నమ్మొద్దు**
**జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

ఖమ్మం అర్బన్ మండలంలోని వెలుగుమట్ల భూదాన్ భూముల ఆక్రమణలు సహించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ విపి గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. వెలుగుమట్లలో సర్వే నెంబర్ 147,148,149లలో భూదాన్ భూములు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఒకరిద్దరు దళారులు అమాయక పేద ప్రజల నుండి డబ్బులు వసూలు చేసి, వారిని భూదాన్, పరిసర పట్టా భూముల ఆక్రమణకు ఉసిగొల్పుతున్నట్లు, వారిని మోసం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దళారులు ఒక్కొక్కరి నుంచి రూ.40వేల నుంచి రూ.లక్ష వరకు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ఖమ్మం నుంచే కాక సూర్యాపేట, తల్లాడ తదితర ప్రాంతాలకు చెందిన ప్రజలచే భూ ఆక్రమణలు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. శనివారం భూ ఆక్రమణ చేసి, 300 షెడ్లు వేయగా, అన్నింటినీ కూల్చివేసినట్లు పేర్కొన్నారు. ప్రజలెవ్వరూ దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని, భూ ఆక్రమణలపై కఠిన చర్యలు ఉంటాయని, భూ ఆక్రమణదారులు, ప్రోత్సహించిన వారిపై భూ ఆక్రమణ, క్రిమినల్ కేసులతో పాటు పీడీ యాక్ట్ నమోదు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు.

# మత్తు వైద్యులదే కీలకపాత్ర

## మమత ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ పువ్వాడ జయశ్రీ

## అనస్తీషియాలజిస్టు రాష్ట్ర స్థాయి సదస్సు ప్రారంభం

ఖమ్మం, ప్రభాతవార్త

వైద్య రంగంలో మత్తు వైద్యులదే కీలకపాత్ర అని మమత ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి పువ్వాడ జయశ్రీ అన్నారు. శనివారం మమత ఆస్పత్రిలోని డెంటల్ కళాశాల పువ్వాడ ఆడిటోరియంలో అనస్తీషియాలజిస్టు ఎనిమిదవ రాష్ట్ర స్థాయి సదస్సును పువ్వాడ జయశ్రీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం వైద్య రంగంలో అనస్తీషియాలజిస్టు(మత్తు వైద్యులు)లదే కీలకపాత్ర అని తెలిపారు. రోగి పరిస్థితినిబట్టి వారికి ఏ విధమైన మందును అందించాలో వారికి తెలుసు అన్నారు. జనరల్ ఫిజిషియన్ వలే వారు కూడా వైద్య సేవలను అందిస్తున్నారని ఆమె తెలిపారు. ప్రస్తుతం వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని, వైద్య రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా వైద్య సేవలను అందించాలన్నారు. రాష్ట్ర స్థాయి సదస్సును మమత వైద్య కళాశాలలో నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. 25 ఏళ్ల క్రితం మమత ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించామని నాటి నుంచి నేటి వరకు అనేక మంది వైద్య విద్యను అభ్యసించి స్థిరపడ్డారని తెలుపుతూ వారంతా ప్రస్తుతం తమ కళాశాలల ఫ్యాకల్టీగా పనిచేయడం ఎంతో అభినందనీయమన్నారు. మమత ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా వైద్య విద్య మాత్రమే కాకుండా ఫ్యాకల్టీ రంగంలో కూడా రాజీ లేకుండా వైద్య విద్యతో పాటు రోగులకు వైద్యం అందించడంలో ముందుంటున్నామన్నామని తెలిపారు. ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్తీషియాలజిస్టు జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎంవి భీమేశ్వర్ మాట్లాడుతూ.. వైద్య రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా




అనస్తీషియాలజిస్టులు కూడా వైద్య సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. క్రిటికల్ కేర్, ఎమర్జెన్సీ మెడిసిన్, ఐసీయూ, శస్త్ర చికిత్సల్లో మత్తు వైద్యులే కీలకమన్నారు. రోగి పరిస్థితిని బట్టి మందును ఏ విధంగా ఇవ్వాలో మత్తు వైద్యులకు తెలుస్తుందన్నారు. మానవ శరీరంపై పూర్తి అవగాహన కలిగి ఉండి వారికి ఎటువంటి వైద్యం అందించాలో మత్తు వైద్యులకు తెలునని ఆయన తెలిపారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో మత్తు వైద్యులు అందించిన సేవలు ఎనలేనివన్నారు. ప్రస్తుతం సాధారణ వైద్యుల వలే మత్తు వైద్యులు కూడా రోగులకు సేవలిందిస్తున్నారని తెలిపారు. క్లిష్ట పరిస్థితుల్లో రోగిని కాపాడేది మత్తు వైద్యులేనని అన్నారు. దేశంలో మత్తు వైద్యులు వద్య సేవలను అందించడంలో తెలంగాణ రాష్ట్రంలో ముందంజలో ఉంటారనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. రెండు దఫాలుగా రాష్ట్ర స్థాయి సదస్సులకు ఆతిథ్య ఇవ్వడం పట్ల మమత ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ సదస్సులో 50 మంది జాతీయ, అంతర్జాతీయ ప్రముఖ వైద్యులు తమ అనుభవాలను అనస్తీషియా విభాగంలో వస్తున్న ఆధునిక పద్ధుతులు, సాంకేతిక విషయాలను వివరించారు. పీజీ విద్యార్థులు రూపొందించిన నూతన పద్ధతులను ఈ సదస్సులో ప్రవేశపెట్టారు. సుమారు 800 మంది వైద్యులు ఈ సదస్సులో హాజరయ్యారు. అనంతరం అతిథులను ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్తీషియాలజిస్టు ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎస్‌ఏ జాతీయ కార్యదర్శి డాక్టర్ సుక్మింధర్ జిత్సింగ్, ఐఎసి రాష్ట్ర అధ్యక్షులు రత్నాకర్, సెక్రటరీ రామకృష్ణారెడ్డి, ఆర్గనైజింగ్ చైర్మన్ భాగం కిషన్‌రావు, కార్యదర్శి టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిపి కార్మికుల విన్నూత్న నిరసన



*అశ్వారావుపేట రూరల్, జూలై 15 ప్రభాతవార్త:*
గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా 10వ రోజు కార్మికులు విన్నూత్న రీతిలో తమ నిరసనను తెలియజేశారు. స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో 10వ రోజు సందర్భంగా 10 అంకె ఆకారంలో రోడ్డుపై బైఠాయించి తమ నిరసనను ప్రదర్శించారు. ఈ క్రమంలో కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ కనీస వేతనం అమలు చేయాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పదోన్నతులు కల్పించాలని, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, మరణించిన కార్మికుని కుటుంబానికి రూ.10లక్షల భీమా సౌకర్యం కల్పించాలని, జీవో 60 ప్రకారం జీతాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు కేసుపాక నర్సింహారావు, మట్లకుంట కామేశ్వరావు, మూల అప్పన్న, ముత్తారావు, కట్ల శ్రీను, ఉలవల మురళి, విజయ్‌కుమార్, రంజిత్ సింగ్, బాణాల వరలక్ష్మి, బాబూరావు, సత్యనారాయణ, అలివేలు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు సిపిఐ ఆధ్వర్యంలో వినతి

*అశ్వారావుపేట రూరల్, జూలై 15 ప్రభాతవార్త:*
సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్‌లకు పేదలకు ఇళ్ళ స్థలాల విషయంపై శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ అశ్వారావుపేట రెవెన్యూ మోజా సర్వేనెంబర్ 1228లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూముల్లో గత 3నెలల నుండి అడవి నరకడం జరిగిందని తెలిపారు. అడవిని నరికిని నిరుపేదలందరూ గుడిసెలు వేసుకొని నివశిస్తున్నారని ఇట్టి వారికి ఇండ్ల స్థలాలు, పట్టాలు ఇవ్వడంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. అనంతరం తహశీల్దార్ విల్సన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ సలీం, జి రామకృష్ణ, సయ్యద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

*తిరుమలాయపాలెం, జూలై 15, ప్రభాతవార్త :*
అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పోలీసులు పట్టుకున్న సంఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సోలిపురం శివారు పీక్యాతండాకి చెందిన బానోత్ వంశి తన ద్విచక్రవాహనంపై కాకర వాయి నుండి దమ్మాయిగూడెం మీదుగా



ఖమ్మంలో నివశిస్తున్న తన స్నేహితునికి గంజాయి చేరవేస్తుండగా బీరోలు, దమ్మాయిగూడెం మార్గమధ్యలో వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులకు అనుమానస్పదంగా ద్విచక్ర వాహనంపై వెలుతున్న వాహ నాన్ని ఆపి పోలీసులు తనిఖీలు చేయగా ప్లాస్టిక్ కవర్‌లో 200 గ్రాముల గంజాయిని గుర్తించారు. ఈ తనిఖీలలో ఎస్సై వరాల శ్రీనివాస్, ఏఎస్సై రాఘవయ్య, కానిస్టేబుల్ వీరస్వామి, ఎల్ వెంకటేశ్వర్లు, ఉపేందర్‌లు పాల్గొన్నారు.

## పోడు భూముల పట్టాల కోసం మహిళల నిరసన

*పెనుబల్లి, జూలై 15, ప్రభాతవార్త*
మండల పరిధిలోని తాళ్ళపెంట పంచాయితీకి చెందిన కొమ్ముగూడెం మహిళలు శనివారం పెనుబల్లి తహశీల్దార్ కార్యాలయం ముందు పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. రెండు దశాబ్దాలకు పై నుండి పోడు భూములు సాగు చేసుకుంటున్నా పట్టాలు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాళ్ళపెంటలో కొంత మందికి మాత్రమే పట్టాలు మంజూరు చేశారని, చాలా మంది దరఖాస్తుదారులకు పట్టాలు మంజూరు కాలేదని తెలిపారు. పోడు భూముల పట్టాల కోసం ఏ రాజకీయ పార్టీని ఆశ్రయించకుండా స్వచ్ఛందంగా సుమారు 70 మంది మహిళలు తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేయడం గమనార్హం. ఈ విషయమై తహశీల్దార్‌ను సంప్రదించగా మండల పరిషత్ కార్యాలయానికి సంబంధించిన గ్రామ పంచాయితీ కార్యదర్శికి దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా ఆమె తెలిపినట్లు నిరసనకారులు తెలిపారు.

## లార్వా ద్రావణాన్ని స్ప్రే చేయించిన కౌన్సిలర్ సునీత



*వైరా,జులై15,ప్రభాతవార్త:*
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో శనివారం దోమలు అభివృద్ధి చెందకుండా ఉండడం కోసం యాంటీ లార్వాను ఆ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ మున్సిపాల్ సిబ్బందితో కలిసి వార్డులో లార్వా ద్రావణాన్ని స్ప్రే చేయించారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాల వదనదకు వెళ్లి చుట్టుప్రక్కల ప్రాంతాల్లో కూడా స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సునీత ప్రసాద్ మాట్లాడుతూ నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమలు అభివృద్ధి చెందకుండా ఉండేందుకు యాంటీ లార్వాను స్ప్రే చేయడం జరిగిందని, ఇలా చేయడం ద్వారా దోమలు అభివృద్ధి చెందకుండా చనిపోతాయని ఉత్పత్తి ఉండదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రానికి చేయూత



*వైరా,జులై15,ప్రభాతవార్త:*
అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైనటువంటి వసతులు కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని వైరా మండల రైతుబంధు మాజీ కన్వీనర్ మిట్టపల్లి నాగేశ్వరరావు తెలియజేశారు. జింకలగూడెం గ్రామం నందలి అంగన్‌వాడీ పాఠశాలకు అక్కడ ఉన్నటువంఠ ఇబ్బందులను అంగన్‌వాడీ సిబ్బంది ద్వారా తెలుసుకొని గర్భిణీలు, బాలింతలు కూర్చోడానికి అవసరమైన కుర్చీలను ఏర్పాటు చేశారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు మాట్లాడుతూ మిట్టపల్లి నాగి పుట్టినరోజు సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రానికి విచ్చేసి వారికి కుర్చీలు అందజేయడం చాలా ఆనందదాయకమని తెలియజేస్తూ ప్రతిఒక్కరూ వారి పుట్టినరోజు, పెళ్లిరోజులను పురస్కరించుకొని ఏదో ఒక సేవా కార్యక్రమం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ మాజీ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, మచ్చా రామారావు, పాఠశాల ఉపాధ్యాయులు బట్టా పుల్లారావు, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు పాపగంటి అరుణ, ఆయా మైబు, తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సండ్రా.. మీకిది తగునా...!

### యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కటికి కిరణ్‌కుమార్

*తల్లాడ, జులై 15, ప్రభాతవార్త*
రైతులకు 24 గంటలు కరెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని బీఆర్ఎస్ ప్రభుత్వం పేరుకు 24 గంటలు అని ప్రకటించి, 12 గంటలే ఇస్తుందని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కటికి కిరణ్‌కుమార్ అన్నారు. శనివారం ఓ ప్రకటన విడుదల చేస్తూ శుక్రవారం ఎమ్మెల్యే సండ్ర ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను తప్పుదోవ పట్టించే విధంగా రేవంత్‌రెడ్డి మాటలను వక్రీకరిస్తూ నిరసన తెలియజేయటం సరైంది కాదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పక్షాన ఉందని చెప్పుకోవడం తప్ప రైతులకు



చేసిందేమీ లేదని అన్నారు. జిల్లాలో ఏ సబ్ స్టేషన్‌కు వెళ్ళినా రికార్డులు పరిశీలిస్తే ఎన్ని గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నారో అర్థమవుతుందని, తాము నిత్యం పంట పొలాల్లోనే ఉంటున్నామని ఎమ్మెల్యే సండ్ర గ్రహించి భవిష్యత్తులో ఇలాంటి నిరసన కార్యక్రమాలు చేపట్టవద్దని కిరణ్ హితవు పలికారు. అధికార పార్టీ అయి ఉండి, ప్రతిపక్షం నాయకులు చేసిన వ్యాఖ్యలపై ఆందోళన చేయటం సరైంది కాదని అన్నారు.

# నేరాలు-దారుణాలు

## బీహారీ కేటుగాళ్ళను పట్టుకుని పోలీస్‌లకు అప్పజెప్పిన శాంతినగర్ వాసులు

*కల్లూరు, జూలై 15, ప్రభాతవార్త*
మెరుగు పేరుతో లిక్విడ్‌లో బంగారం వేసి కరగదీస్తున్న ఇద్దరు బీహారి కేటుగాళ్ళను స్థానికులు పట్టుకుని పోలీస్‌లకు అప్పగించిన సంఘటన శనివారం పట్టణ పరిధిలోని శాంతినగర్‌లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... సైబరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న మహిళను బీహారీలు బంగారం మెరుగు పేరుతో మోసగించగా స్థానికులు ఇద్దరు బిహారీలను పట్టుకుని స్థానిక పోలీస్‌లకు అప్పజెప్పారు.

## అనాధ మృతదేహానికి అంత్య క్రియలు

### మానవత్వం చాటుకున్న అజీమ్ బృందం



*దమ్మపేట ఏజెన్సీ, జూలై 15, ప్రభాతవార్త:*
మండల పరిధిలోని మండలపల్లి బస్టాండ్‌లో గుర్తు తెలియని వ్యక్తి గత కొద్ది రోజుల క్రితం మృతి చెందడంతో ఎవరూ అచూకీ లేకపోవడంతో ఆ అనాధ మృతదేహానికి అజీమ్ మిత్ర బృందం శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. మండలపల్లి ఆర్టీసీ బస్టాండ్‌లో గురు తెలియని వ్యక్తి అనుమానస్పదంగా మృతి చెందాడు. ఆ మృతదేహాన్ని పోలీసులు అశ్వారావుపేట ప్రభుత్వ ఆస్పత్రిలో మృతదేహాన్ని ఉంచారు. ఈ మేరకు ఆచూకి కోసం ఎవరైనా వస్తారేమోనని ఎదరు చూశారు. ఎవరూ రాకపోవడంతో గుర్తు తెలియని మృతదేహంగా పోలీసులు కేసు నమోదు చేశారు. అంత్యక్రియల కోసం మండలపల్లి గ్రామానికి చెందిన అజీమ్‌ను పోలీసులు సంప్రదించారు. అజీమ్ మరియు మిత్ర బృందం అనాధ మృతదేహానికి అంత్య క్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అజీమ్ మిత్ర బృందం రొయ్యల కుమార్ పాలడుగు అబ్బులు, ఎస్‌కె. ఇస్మాయిల్, పామర్తి గోపి శాస్త్రిలు పాల్గొన్నారు.

## దూదిపాల దశ దిన కర్మలకు హాజరైన ఎమ్మెల్యే



*సత్తుపల్లి, జూలై 15, ప్రభాతవార్త:*
సత్తుపల్లి పట్టణంలోని కల్పతరువు రోడ్డుకు చెందిన వార్డు కౌన్సిలర్ దూదిపాల రాంబాబు తండ్రి సర్వయ్య ఇటీవల మృతి చెందగా, ఆయన దశ దిన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదే విధంగా మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన పొనగంటి చిన్న లింగయ్య ఇటీవల మృతి చెందగా, ఆయన దశ దిన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై ఆయన చిత్ర ప టానికి పూల మాలలువేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్, గ్రంథాలయ ఛైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ కమిటీ ఛైర్మన్ వనమా వాసు, డీసీసీబి డైరెక్టర్ మోదుగు పుల్లారావు, కౌన్సిలర్స్ వీరపనేని బాబి, షేక్. చాంద్‌పాషా, అద్దంకి అనీల్, మట్టా ప్రసాద్, మండల నాయకులు హరికృష్ణారెడ్డి, దూదిపాల నిర్సింహారావు, మోరంపూడి శ్రీధర్,మారగాని గురవయ్య, దేవరపల్లి రాధాకృష్ణమూర్తి, ఉప సర్పంచ్ టి. భాను ప్రకాష్, మేడా జగ్గారావు, మాధరావు, తదితరులు పాల్గొన్నారు.




# నూతన పీవోగా బాధ్యతలు చేపట్టిన ప్రతీక్‌జైన్



*భద్రాచలం, ప్రభాతవార్త :*

సమగ్ర గిరిజన అబివృద్ధి సంస్థ భద్రాచలం ప్రాజెక్ట్ అధికారిగా ప్రతీక్ జైన్ బాధ్యతలు స్వీకరించారు. శనివారం నాడు మధ్యాహ్నం పిఓ ఛాంబార్‌లో ఇప్పటివరకు ఐటీడీఏ పీఓగా పనిచేసి పదోన్నతిపై సేర్ప్ సీఈఓగా వెళ్తున్న గౌతం పోట్రూ నుంది పీఓగా బాధ్యతలుతీసుకున్న ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీ ఏరియాలోని గిరిజన గ్రామాలలోని ఆదివాసీ గిరిజనులకు నా యొక్క సేవలను తప్పనిసరిగా అందిస్తానని, ఏజెన్సీ ఏరియాలలో గిరిజనులకోసం సేవలందిస్తున్న అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరి సహకారంతో నా యొక్క విధులను సమర్ధవంతంగా నిర్వహించి, గిరిజనుల అభివృద్ధి కొరకు కృషి చేస్తానని, గిరిజన అభివృద్ధి కోసం పనిచేస్తున్న మనం బాధ్యతగా విధులు నిర్వహించి, గిరిజనులకు సేవ చేయడంలో అందరం ముందుండాలని, ముఖ్యంగా విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని, ఐటీడీఏ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వహించి గిరిజనులకు మరింత సేవలు అందించాలని అన్నారు. అనంతరం బదిలీపై వెళ్తున్న పిఓకు విధులలో జాయిన్ అయిన పీఓకు భద్రాచలం ఆర్డిఓ రత్న కళ్యాణి, యూనిట్ అధికారులు, సిబ్బంది చిరు సత్కారం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ ఇన్చార్జి, ఆర్‌సిఓ గురకులుం, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్‌రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏఓ భీమ్, ఏసీఎంఓ మణయ్య, డిటిఆర్‌ఓఎఫ్‌ఆర్ శ్రీనివాస్, ఏటీడీఓలు, ఐటిడిఏ కార్యాలయం యూనిట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటాద్రి సేవలు మరువలేనివి

**తహసిల్దార్ భరణిబాబు**

*చర్ల, ప్రభాతవార్త :*



ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు తామరపత్ర గ్రహీత చింతలచెరువు వెంకటాద్రి సేవలు మరువలేనివని తహసిల్దార్ భరణిబాబు సీఐ అశోక్‌లు అన్నారు. శనివారం వెంకటాద్రి 37వ వర్ధంతిని రైస్ పేటలోని శైలజా విహార్‌లో ఘనంగా నిర్వహించారు. మొదట గ్రంథాల ఆవరణలో వెంకటాద్రి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వెంకటాద్రి స్మృతివనాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ ఆయన సేవలను కొనియాడారు. మహాత్మగాంధీ పిలుపు మేరకు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం గడిపారని ఆయన సేవలను గుర్తించి తామరపత్రంలో సత్కరించారని గుర్తు చేసుకున్నారు. ఈ ప్రాంత రైతులకు వ్యవసాయంలో మెలుకువలను నేర్పి సన్న, చిన్నకారు రైతులకు ఎంతో సహాయ సహకారాలు అందించారు. ప్రముఖ రంగ స్థల కళాకారులు సివికే రావు (లేటు) తనయులు రమణ సతీష్ తాత వారసత్వాన్ని కొనసాగిస్తూ ఇక్కడి ప్రజానీకానికి తమకు తోచిన సహాయ సహకారాలు అందించడం అభినందనీయం అన్నారు. రాజ్యసభ్య సభ్యులు కేవీపీ రామచంద్రరావు నిదులు కోటి రూపాయలు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేపట్టడం ఎంతో ఆనందించదగ్గ విషయమన్నారు. మారుమూల గ్రామాల ఆదివాసీ పిల్లలకు ప్రతి ఏడాది పుస్తకాలు దుస్తులు అందిస్తూ సతీష్ తన మానవత్వాన్ని చాటుకుంటున్నారని అన్నారు. సీనియర్ కళాకారులు చింతూరు వెంకట్రావు అధ్యక్షతన జరిగిన సభలో పలువురు వక్తలు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నీలి నందు, తడికల లాలయ్య, చీమలమర్రి మురళీకృష్ణ, శ్రీనివాసరావు, గూడపాటి సతీష్, ఆవుల విజయ్‌భాస్కర్‌రెడ్డి, బండారు రామకృష్ణ, కిషోర్, మాతా భద్రం, పండు, తదితరులు పాల్గొన్నారు.

## సబ్సీడీపై స్ప్రేయర్స్ పంపిణీ

**-ఆర్‌పడీఎస్ సంస్థ ఆధ్వర్యంలో బ్యాటరీ స్ప్రేయర్స్ పంపిణీ**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని మహదేవపురం రైతు వేదిక వద్ద ఆర్‌ఏడీఎస్ గ్రామీణ వ్యవసాయ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రైతులకు సబ్సీడీపై డబుల్ బ్యాటరీ స్రేయర్స్ పంపులను శనివారం అందించారు. రైతు వేదిక వద్ద జరిగిన కార్యక్రమంలో ఆ సంస్థ ఎం.డీ.రాంప్రసాద్ మాట్లాడుతూ .. ఆర్‌ఏడీఎస్ సంస్థ రైతుల కోసం వ్యవసాయ అవసరాల కోసం తోడ్పాటును అందిస్తుందని, అందుకు గాను సబ్సీడీపై డబుల్ బ్యాటరీ స్రేయర్‌లను అందిస్తుందని అన్నారు. మున్ముందు అనేక వ్యవసాయ సంబంధించిన పరికరాలు, సలహాలు, సూచనలు, రైతులకు అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ చైర్మన్ విఘ్నేశ్వర్, ఏఈవో ప్రవీణ్, ఆ సంస్థ ఎంఈవో వెంకటేష్, సీఈవో కావేరి, క్లస్టర్ మేనేజర్ నాగరాజు, లక్ష్మీనారాయణ, భాగ్యశ్రీ, పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## గోరింటాకు సంప్రదాయాన్ని విద్యార్ధులకు పరిచయం చేసిన పాఠశాల

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



పాఠాలతో పాటు సంస్కృతి, సంప్రదాయాలకు నిలయం అయిన శ్రీసరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఆషాడ మాసం వేడుకలు ఘనంగా జరిగాయి. ఆషాడ మాసంలో వాతావరణ మార్పుకు అనుగుణంగా మన శరీరాన్ని కూడా చల్లబరచడంలో ఎంతోసహాయం చేసే గోరింటాకు విశిష్టతను పిల్లలకు వివరించి వారికి గోరింటాకును అద్ది ఒక వేడుక లాగా జరిపామని పాఠశాల ప్రధాన ఆచార్యులు తెలియజేశారు. ప్రతి సంప్రదాయం వెనుక ఒక సైన్స్ ఉన్నదని అది పిల్లలకు తెలిపి వాళ్ల అవి పాటించేలా చేయడం ప్రతి పాఠశాల యొక్క బాధ్యత అని అన్నారు. ఇప్పుడు గోరింటాకు అమ్మాయిలకే పరిమితం అయ్యిందని, మెహందీ పేరున రసాయనాలు కలిపినవి పెట్టుకుంటూ ఉన్నారని, మన చిన్నతనంలో అబ్బాలు కూడా చాలా ఆసక్తిగా పెట్టుకునే వాళ్ళమని, అది మళ్ళీ ఇక్కడ శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో చూడడం ఆనందంగా ఉన్నదని, పాఠశాల సెక్రటరి బొల్లు మోహన్‌కృష్ణ పేర్కొన్నారు. మాతాజీలు, పిల్లలు, పోషకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరదల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిది

**-ఆర్డీవో రత్నకళ్యాణం**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

గోదావరి వరదల వల్ల గిరిజన గ్రామాలలోని ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చూడవలసిన బాధ్యత మన పైన ఉందని, అందుకు వరదలు రాకముందే అధికారులందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని భద్రాచలం ఆర్డీఓ రత్న కళ్యాణి సంబంధిత అధికారులకు ఆదేశించారు. శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గోదావరి వరదలు ముందస్తు చర్యలపై డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరదలు వల్ల ఒక ప్రాణానికి హాని కాకుండా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని, వరద తీవ్రతను బట్టి ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ముందుగా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ గోదావరి వరదలకు ముందస్తు ఏర్పాట్లపై జిల్లా స్థాయి సమీక్ష తీసుకొని చేపట్టవలసిన కార్యాచరణపై అధికారులకు సూచించినందున, దాని ప్రకారము అధికారులందరూ వరదల నుండి ప్రజలను కాపాడేందుకు గ్రామస్థాయి నుండి ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. వరదల్లో చిక్కుకున్న వ్యక్తులను రక్షించేందుకు లైఫ్ జాకెట్లు, గజ ఈతగాళ్లు, నాటు పడవలు, బోటుల సిద్ధంగా ఉంచుకోవాలని, కలెక్టర్ సూచనలు మేరకు రానున్న ఐదు నెలలకు సరిపోను నిత్యవసర వస్తువులు స్టాక్ ఉంచాలని, వరద ముంపు చర్యల పర్యవేక్షణకు సెక్టోరియల్, జోనల్ అధికార్లను నియమించడం జరిగిందని, గ్రామస్థాయిలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు



ముంపు గ్రామాల ప్రజల ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచుకోవాలని, 70 అడుగుల వరకు వరద వచ్చిన విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరం సరఫరా చేయు విధంగా ఏర్పాటు చేయాలని, ఏదైనా అత్యవసర పరిస్థితులలో విద్యుత్ అంతరాయం ఏర్పడితే ఇతర ఫీడర్ల ద్వారా సరఫరా చేయు విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వరద ముంపుకు గురయ్యే అవకాశాలున్న ప్రాంతాల్లో రక్షణ చర్యలు చేపట్టి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, విస్తా కాంప్లెక్స్ వద్ద మురుగునీరు తోడేందుకు 500 హార్స్ పవర్ కలిగిన మోటార్లు సిద్ధంగా ఉన్నాయని, అదనంగా ఏర్పాటు చేసేందుకు ఇరిగేషన్ అధికారులు సిద్ధంగా ఉండాలని, వర్షాల వల్ల చెరువులు రక్షణకు ముందస్తుగానే పరిశీలన చేయాలని, ఇసుక బస్తాలు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. వరదుల పెరుగుతున్న ముంపు మండలాల్లోని గ్రామాల ప్రజలు వేచి చూసే ధోరణి ఉంటుందని, జాప్యం చేయక తరలించేందుకు పోలీస్ సహకారం తీసుకోవాలని, ముఖ్యంగా ముంపు మండలాల్లోని గర్భిణీ స్త్రీలను గుర్తించి ముందస్తుగా ఆసుపత్రులకు తరలించాలని, అన్ని ఆసుపత్రిలో అత్యవసర మందులు, అంబులెన్స్, ర్‌బిఎస్‌కే వాహనాలు సిద్ధంగా ఉంచాలని, అందుకు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, పడిపోయిన చెట్లు తొలగించేందుకు ట్రాక్టర్లు, జెసిబిలు, కటింగ్ పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని, అలాగే మంచినీటి సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో మంచినీళ్లు సరఫరా చేసేందుకు ట్రాక్టర్లు సిద్ధంగా ఉంచాలని మిషన్ భగీరథ అధికారులను సూచించారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పని చేయు విధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటుతో పాటు, మండల, జిల్లా స్థాయిలో కంట్రోల్ ఏర్పాటు చేశామని, వరదలతో వాగులు, వంకలు పొర్లే రోజుల్లో ప్రజలు రవాణా చేయకుండా నియంత్రణ చేసేందుకు భారీ కేడింగ్ చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజలతోపాటు పశువులు కూడా ప్రమాదంకు గురి అయ్యే అవకాశాలు ఉన్నాయని కాబట్టి ముందస్తుగానే సమాచారం ప్రజలకు చేరవేసి రక్షణ చర్యలు పాటించాలని, సింగరేణి, కేటిపిఎస్, ఐటిసి, నవభారత్ సంస్థల యొక్క రెస్క్యూటీముల సేవలు తీసుకోవడానికి వారిని సిద్ధంగా ఉంచాలని, పునరావాస కేంద్రాలలో మంచినీరు, విద్యుత్, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాల ఏర్పాటు చేసి పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉంచాలని, అందుకు సంబంధిత తహసిల్దారులు ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలని, వరదలు వచ్చి తగ్గిపోయే వరకు సంబంధిత అధికారులు ప్రజలకు రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్, సెక్టోరియల్ అధికారులు, ఏడి ఎలక్ట్రిసిటీ జీవన్‌కుమార్, భద్రాచలం తహసిల్దార్ రామకృష్ణ, సిఐ నాగరాజు, ఈవో జిపి వెంకటేశ్వరరావు, పోలీసు ఫైర్ అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి

కామేపల్లి, జూలై 15 ప్రభాతవార్త :



గ్రామ పంచాయితీ కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వేతనాలు పెంచాలని సీపీఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు. చట్టబద్ద హాక్కులు, సౌకర్యాలు కల్పించాలన్నారు.కార్మికుల సమ్మెకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని నరాటి నాగేశ్వరరావు, మేకల మల్లిఖార్జున్ రావు, శీలపాక శేషయ్యలు కోరారు. కార్మికుల సమ్మెకు మిషన్ భగీరథ కార్మికులు గోకినేపల్లి నాగరాజు, బత్తుల మల్లయ్య, చిల్ల కోటేశ్వరరావు, పేరసాని సందీప్ సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ దీక్షలో వర్ల ఈసాక్, మేకల రామారావు, జర్పుల దశరద్, వీరు, అజ్మీర రమేష్ నాయక్, నవీన్, కన్నెబోయిన హన్మంతరావు, పెరుగు శ్రీను, భక్తియా, మల్లెంపాటి వెంకటేశ్వర్లు, పాషా, కిషన్, బద్యా, భరత్, హతిరాం, రామా, సురేష్, వంశీ, ధర్మా, రమేష్, హేమ్లా, ఆనందరావు, అనంత రాములు, పోలేపల్లి వెంకటేశ్వర్లు, ఏపూరి ఉపేందర్ పాల్గొన్నారు.

## రైతులందరూ పంటల వివరాలను నమోదు చేసుకోవాలి



కామేపల్లి, జూలై 15 ప్రభాతవార్త:

ముచ్చర్ల రెవిన్యూ పరిధిలోని పంటలను ఖమ్మం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ.శ్రీనివాస్‌రావు శనివారం పరిశీలించారు.రెవిన్యూ గ్రామంలోని పంటల నమోదు కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న నమోదు పంటల వివరాలను పర్యవేక్షించారు.అనంతరం ఏడిఏ మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా పంటల వివరాలను నమోదు చేసుకోవాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు తప్పనిసరిగా పకడ్బందీగా సర్వే నెంబర్ల వారీగా నీటి వనరుల వారీగా పంటల వివరాలను నమోదు చేయాలని కోరారు.రైతు భీమా పథకానికి సంబందించి 18 జూన్ 2023 నాటికి కొత్తగా వచ్చిన పట్టాదారు పాసుబుక్ కలిగి వయస్సు 18 నుండి 59 సంవత్సరాల కలిగిన రైతులందరూ కూడా రైతుభీమా పథకం కొరకు ఆయా వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి రైతు భీమా పథకం కొరకు ధరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు.ఈ సందర్భంగా పత్తి తదితర పంటలను పరిశీలించి పత్తి పంటలో దఫాల వారీగా ఎరువుల వాడకం చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జి.ఉష, రైతులు కర్నాటి రామయ్య, భూక్యా హంస్య, భీమిరెడ్డి సురబిబాబు, నెల్లూరు రామయ్య, భీమిరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెలో సిబ్బంది... పారిశుద్ధ్య పనుల్లో సర్పంచులు, ఉప సర్పంచ్‌లు



కామేపల్లి, జూలై 15 ప్రభాతవార్త:

గ్రామ పంచాయితీ సిబ్బంది సమస్యల పరిష్కారం కోరుతూ కామేపల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట గత 10 రోజులుగా నిరవధికంగా సమ్మె నిర్వహిస్తున్నారు.దీంతో చెత్తను సేకరించే వారు లేక ఇండ్లలో వ్యర్ధాలు పెరుకుపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతుండటంతో బాసిత్ నగర్ సర్పంచ్ డి.బాలునాయక్, లాల్యతండా సర్పంచ్ మాలోతు రాంచందర్, కామేపల్లి సర్పంచ్ అజ్మీర అర్జున్, ఉప సర్పంచ్‌లు భూక్యా సునీతశ్రీరాములు, రాయల లక్ష్మణరావులు శనివారం నడుం బిగించారు. వారే స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించారు.గ్రామస్తులు వారి సేవలపై హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచులు, ఉప సర్పంచ్‌లు మాట్లాడుతూ.... కార్మికులు సమ్మెలో ఉన్నందున ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్ధేశ్యంతో చెత్తను సేకరించిన్నట్లు ప్రభాతవార్తకు తెలిపారు.

## వాట్సాప్ గ్రూపులలో వ్యక్తిగత విమర్శలు చేయొద్దు


బోనకల్ ప్రభాతవార్త:



మండల పరిధిలో స్థానిక పోలీస్ స్టేషన్ నందు శనివారం స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.సాయికుమార్ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండల పరిధిలో ఉన్న జనాభా తమ యొక్క వాట్సప్ గ్రూపులలో పార్టీలకు సంబంధించిన వ్యక్తిగత విమర్శలకు చేయొద్దు అలా చేసినట్లయితే చట్టపరంగా చర్య తీసుకుంటామని, అనుమతి లేకుండా అక్రమ మట్టి రవాణా, ఇసుక రవాణా చేసినట్లుయితే చట్టరంగా చర్య తీసుకుంటామని, పబ్లిక్ రోడ్ల మీద వ్యాపార కార్యక్రమాలు నిర్వహిస్తే ప్రజలకు అసౌకర్యం కల్పిస్తే కఠిన చర్య తీసుకుంటామని, నెంబర్ ప్లేట్లు లేని బండ్లను త్వరలో సీజ్ చేయనున్నట్లు తెలిపారు. మైనర్ పిల్లలు టూ వీలర్స్ డ్రైవింగ్ చేస్తే చట్టపరంగా చర్య తీసుకుంటాం వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ద్వారా తగు చర్య తీసుకుంటామని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో పొలిటికల్ పార్టీలు ఎటువంటి ఘర్షణ వాతావరణం లేకుండా వారి కార్యక్రమాలు చేసుకోవాలి అలా కాకుంటే చట్టపరంగా చర్య తీసుకుంటామని, రాజకీయ పార్టీ నాయకులు గ్రామాలలో శాంతి సౌబ్రత్వ వాతావరణంలో వారి కార్యక్రమాలు నిర్వహించాలని ఎటువంటి భావోద్రేక, రెచ్చగొట్టే చర్యలు చేపట్టరాదు అన్నారు. పోలీస్ అండ్ పాత్రికేయులు ప్రజా సంక్షేమ దృష్ట్యా ఒకరినొకరు సహకరించుకోవాలని తెలిపారు.

## జేఈఈ మెయిన్స్‌లో నేన్వితసేన్‌కు 4040 ర్యాంకు

బోనకల్ ప్రభాతవార్త:



గోవిందపురం(ఎల్) గ్రామానికి చెందిన డాక్టర్ కొమ్ము బాల్ అభిజిత్ దేవ్, రాణి దంపతుల కుమారి కొమ్ము నేన్విత సేన్ కరీంనగర్‌లోని గురుకుల ప్రతిభా కేంద్రం(సీఓఈ) కాలేజ్‌లో చదివింది. జేఈఈ మెయిన్స్‌లో ఆల్ ఇండియా 4040 ర్యాంక్ సాధించింది. జోసా కౌన్సిలింగ్‌లో ఎన్ఐటీ రాయిపూర్, ఛత్తీస్‌గఢ్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐటీ) బి.టెక్‌లో సీట్ సాధించింది. ఈ సందర్భంగా నాయనమ్మ మాజీ సర్పంచ్ కొమ్ము కమలమ్మ, తాతయ్య పెద్ద నర్సయ్య, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, బంధువులు, గ్రామస్తులు అభినందించారు.

## జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం



ఎర్రుపాలెం, ప్రభాతవార్త:

మండలంలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనసేన పార్టీ అధికార ప్రతినిధి మైలవరం ఇంచార్జ్ అక్కల గాంధీ రావడం జరిగింది. అనంతరం ఎండీఓ ఆఫీస్‌లో ధర్నా నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల జనసేన అధ్యక్షులు మిరియాల నాగేశ్వరావు, పగడాల రామారావు, పెండ్లి తిరుపతిరావు, డేవిడ్ కుటుంబరావు, నాగుల మేరా పగడాల జగన్, చందు, మధిర నియోజకవర్గంలో ఉన్న మధిర, బొనకల్, ముదిగొండ, చింతకాని, ఎర్రుపాలెం మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి

గార్ల, జులై15 ప్రభాతవార్త:

విద్యార్థుల పురోభివృద్ధిపై తల్లిదండ్రుల నిరంతరం పర్యవేక్షణ ఉండాలని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం పాఠశాలలో ఆయన అద్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాద్యాయులతో పిల్లల భవిష్యత్ ప్రణాళిక వారిపై తల్లిదండ్రుల నిరంతర పర్యవేక్షణ అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు పిల్లల చదువుతో పాటు నడవడి మంచి వాతావరణం అందించాలని, పలు మంచి విషయాలపై అవగాహన కల్పిస్తు పిల్లలతో స్నేహంగా ఉంటు చదువు పై తగు శ్రద్దచూపుతు సలహ, సూచనలు చేయాలని సూచించారు. భవిష్యత్‌కు చక్కటి ప్రణాళిక నిర్మించి బంగారు బాటలో పయనించే విధంగా నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. విద్యార్థులు చదవడం, రాయడం వాటి పురోభివృద్ధిపై వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో పాఠశాల పేరంట్ కమిటి చైర్మన్ కోలాకుమార్‌గౌడ్, ఉపాద్యాయులు చింతనిప్పు రమేష్, సంపత్‌చార్యులు, భాస్కర్, సరోజ, కవిత, శ్రీను, వై.రాము, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులున్నారు.




## 19న బైక్ ర్యాలీపై వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



బోనకల్ ప్రభాతవార్త:

విద్యలో కేంద్రీకరణ, వ్యాపారీకరణ, కాషాయీకరణలను పెంచి పోషించేదిగా ఉన్న జాతీయ విద్యావిధానం 2020ని రద్దు చేసి భారత రాజ్యాంగ స్పూర్తికి అనుగుణంగా లౌకిక, ప్రజాస్వామిక, శాస్త్రీయ విలువాలతో కూడిన ప్రత్యామ్నాయ విద్యా విధానం ప్రవేశపెట్టాలని, ఉద్యోగుల కుటుంబాల సామాజిక భద్రతకు ముప్పుగా పరిణమించిన జాతీయ పెన్షన్ పథకాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఆదాయపన్ను మినహాయింపు పరిమితిని రూ.7లక్షలకు పెంచాలని, పొదుపు మొత్తాలపై ఇచ్చే పన్ను రాయితీని రూ.3లక్షలకు పెంచాలని తదితర సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జూలై 19 తేదీన బోనకల్ మండల వ్యాప్తంగా జరిగే ర్యాలీని నిర్వహిస్తున్నామని, ఆగస్టు 12న జిల్లా కేంద్రంలో నిరసన దీక్ష చేపడుతున్నామని, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టిఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, జిల్లా నాయులు సద్దా బాబు, టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు యాకుబ్ పాషా శనివారం తెలియజేశారు. ఈ కార్యక్రమంలోయుటిఎఫ్ మండల నాయకులు పి.గోపాలరావు, కలకోట ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వర చారి, చిన్న రంగారావు, పి.నరసింహారావు, ఆర్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

బోనకల్ ప్రభాతవార్త:

గత పది రోజులుగా వారి సమస్యలు పరిస్కారం కోరుతూ సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీఎస్ యుటిఎఫన బోనకల్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులు చేస్తున్న సమ్మెకు టీఎస్ యుటిఎఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం శ్రమకు తగిన కనీస వేతనం వారికి ఇవ్వాలని, సెలవులు సైతం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ నాయకులు యాకుబ్ పాషా, టిఎస్ యుటిఎఫన జిల్లా నాయకులు సద్దాబాబు, పి.గోపాలరావు, చిన్న రంగారావు, ఆర్.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జన ఆరోగ్య సమితి కార్యక్రమం విజయవంతం


బోనకల్ ప్రభాతవార్త:



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శనివారం జన ఆరోగ్య సమితి (జేఏఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హాస్పటల్‌లో అవసరమూన పరికరాలు, కావలసిన స్టేషనరీ, కాంటింజెన్సీ వర్కర్ల జీతాల కొరకు హాస్పటల్ డెవలప్మెంట్ చైర్ పర్సన్ ఎంపీపీ కె.సౌభగ్యం అధ్యక్షతన తీర్మానం చేశారు. సీసనల్ వ్యాధులు, నులిపురుగుల నివారణ దినం, బోద కాలు కాకుండా మాత్రలు వేసే ప్రోగ్రాం, మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమాలపై టాస్క్ ఫోర్స్ మీటింగ్ జరిగింది.

## అన్నప్రాసన్న కార్యక్రమం

ఎర్రుపాలెం ప్రభాతవార్త:



మండలంలో రాజుల దేవరపాడు అంగన్వాడీ సెంటర్‌లో అన్నప్రాసన్న శనివారం కార్యక్రమం నిర్వహించారు. గ్రామసర్పంచ్ వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, హాజరై అన్న ప్రాసన్న చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ డి.నాగమణి, జి.విజయలక్ష్మి, స్కూల్ టీచర్స్, డి.శ్రీనివాసరావు, నాగమణి, వెంకట్‌నారాయణ, ఉషారాణి, పిల్లల తల్లిదండ్రులు హాజరయ్యారు.




## పదవ తరగతి విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం

చుంచుపల్లి, జూలై 15 - ప్రభాతవార్త:



ప్రభుత్వ ఉన్నత పాఠశాల చుంచుపల్లిలో పీటీఎం సమావేశంలో అజెండాలోని అంశాలతో పాటు గత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో అత్యధికంగా పది జీపీఏ సాధించిన విద్యార్థిని ఎలగం సాయి నిపుణతో పాటు 9 కంటే ఎక్కువ జీపీఏలు సాధించిన 9 మంది విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాల ఎస్ఎంసీ, హెచ్ఎం, స్టాఫ్ శాలువతో సత్కరించారు. త్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయులు రూ.5 వేల చొప్పున గదు ప్రోత్సాహకాలను అందించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పంచాయతీ పారిశుధ్య కార్మికుల దీక్షకు కోనేరు మద్దతు

సుజాతనగర్, జూలై 15 - ప్రభాతవార్త:



మండలంలోని పారిశుధ్య కార్మికులు పది రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ మద్దతు తెలిపారు. పంచాయతీ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, వేతనం రూ.19 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభ్వుం వెంటనే స్పందించి గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యను పరిష్కరించాలని, గ్రామంలో ప్రతిపనికి వారిని వాడుకుంటూ తెలంగాణ ప్రభుత్వం వారిని విస్మరించడం తగదని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆకుల నాగేశ్వరరావు గౌడ్, నరేంద్రబాబు, రాజేష్ నాయక్, ఖాసీం, వెంకటేష్, హరిహరన్; కిరణ్‌లు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ తల్లి హుండీలు పగులగొట్టిన దుండగులు

కొత్తగూడెం, జూలై 15 - ప్రభాతవార్త:

రుద్రంపూర్ పంచాయతీ ఎర్రగడ్డలో ఉన్న శ్రీశ్రీశ్రీ సమ్మక్క సారలమ్మ తల్లుల జాతర గత 34 సంవత్సరాల నుంచి జరుగుతుంది. భక్తుల కోసం కమ్యూనిటీ హాల్, 4 గదులు నిర్మించారు. వీటి తాళలు, తలుపులు, హుండీలు పగులగొట్టి మందుబాబులు పగులగొట్టారు. దేవుడి ప్రాంగణంలో ఇలాంటివి చేయకూడదని నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. గుడి ప్రెసిడెంట్ సంపత్‌రావు ఆధ్వర్యంలో టూటౌన్ సీఐ రమేష్ కుమార్‌ను కలిసి గుడి పరిసరాల్లో కూడా పెట్రోలింగ్ నిర్వహించాలని, తగిన చర్రయలు తీసుకోవాలని కోరారు. సీఐ సానుకూలంగా స్పందించారు. ఈ పరిశీలనలో సంపత్‌రావు, ఎండీ రజాక్, అజీజ్ ఖాన్, రవీందర్, రాంచందర్, గోపి కుమార్, మంగలి వెంకన్న, బిక్షపతి, పోశం కుమార్, సమ్మయ్య, కిరణం బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాధీముబారక్‌తో నిరుపేద కుటుంబాల్లో వెలుగులు

-మండలానికి 12.6కోట్ల కళ్యాణలక్ష్మి, షాధీముబారక్ నిధులు

-రూ.25లక్షల విలువైన 25 మందికి చెక్కులు పంపిణీ

-ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



ములకలపల్లి, జూలై 15 ప్రభాతవార్త :

ప్రత్యేక రాష్ట్రం తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారం చేపట్టాక తన మదిలో మెదిలిన ఆలోచనలో నుంచి వచ్చిన కళ్యాణలక్ష్మి, షాధీముబారక్ పథకాలతో నిరుపేద కుటుంబాల్లో యువతుల జీవితాల్లో వెలుగులు నిండాయని అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. శనివారం ములకలపల్లిలోని రైతువేదికలో రూ.25లక్షల విలువైన కళ్యాణలక్ష్మి చెక్కులను 25 మందికి ఆయన చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం కేసీఆర్‌కు రెండు కళ్లని...రాష్ట్రాన్ని దేశంలో ఎక్కడా లేని పథకాలతో అభివృద్ధిలో ముందుంచుతున్నారన్నారు. అన్నివర్గాలకు సమన్యాయం కల్పిస్తూ అన్నిరంగాలను అభివృద్ధి దిశగా నడుపుతున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. మండలానికి కళ్యాణలక్ష్మి, షాధీముబారక్‌కు సంబంధించి రూ.12.6కోట్లు నిధులు వచ్చాయని ఇదంతా కేసీఆర్ చలవేనన్నారు. అనంతరం ఆయన తాళ్లపాయ పంచాయతీలో పర్యటించి బూరుగువాయి గుంపులో బీఆర్ఎస్ నాయకులు కోండ్రు సుందర్ తల్లి మృతిచెందగా ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అలాగే రింగిరెడ్డిపల్లిలో కూరం శ్రీరాములు మృతిచెందగా ఆయన భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు. తహశీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో లక్ష్మయ్య, సర్పంచ్‌లు భద్రం, ఎంపీటీసీ మెహరామణి, కారం సుధీర్, గడ్డం భవానీ, వాడే నాగరాజు, సున్నం సుశీల, కీసరి శ్రీనివాసరావు, సవలం సుజాత, నాయకులు పాలకుర్తి ప్రసాద్, మంగపతి, పామర్తి వెంకటేశ్వరరావు, దుర్గాప్రసాద్, ఇనుగంటి రాము, కొండవీటి రాజారావు, అమర్‌నాథ్, చందర్‌రావు, నతానియేలు, అడపా నాగేశ్వరరావు, సీతారాములు, నందమూరి సురేష్, తుర్రం శ్రీను, తాటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ హాస్టళ్లలో పనిచేస్తున్న సిబ్బందిని అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించాలి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 15 - ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా షెడ్యూల్డ్ క్యాస్ట్ శాఖ కాలేజీ హాస్టళ్లలో పనిచేస్తున్న వంట మనుషులు, స్వీపర్లు, టాయిలెట్లు కడిగే వారిని, డే వాచ్‌మెన్‌లను, నైట్ వాచ్‌మెన్‌లను అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లో ఉన్న వారితో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా కాలేజీ హాస్టళ్లలో టెండర్లు వాడుకున్న కాంట్రాక్టర్లు వర్కర్లకు చాలా తక్కువ జీతాలు చెల్లించి వారిని చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వెంటనే ఈ హాస్టళ్లలో టెండర్ సిస్టం తీసివేసి హాస్టల్‌లో పనిచేసే వారందరినీ అవుట్‌సోర్సింగ్ విధానంలో ఉద్యోగులందరినీ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు.



## రూ.399కే రూ.10 లక్షల ప్రమాద బీమా సొమ్ము అందజేత

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 15 - ప్రభాతవార్త:



తిరుమలాయపాలెం మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన రంగు గోవర్ధన చారి పైనంపల్లి బ్రాంచ్ పోస్టాఫీస్‌లో రూ.399తో బీమా చేయించి రూ.10 లక్షల టాటా గాగ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నారు. డిసెంబర్ నెలలో ఆయన రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందారు. ఆయనకు భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. కుటుంబ పోషణ నిమిత్తం ఖమ్మంలోని ఒక బంగారు దుకాణంలో పనిచేస్తున్నారు. ఇదే క్రమంలో పని ముగించుకొని ఖమ్మం నుంచి పైనంపల్లి గ్రామానికి వస్తుండగా దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదం జరిగి గోవర్ధన్‌చారీ మృతి చెందారు. ఆయనకు ఇన్సూరెన్స్ క్లెయిమ్ అమౌంట్ కోసం ధరఖాస్తు చేసుకోగా పోస్టల్ శాఖ ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు సత్వరమే స్పందించి పూర్తి డాక్యుమెంట్లను టాటా కంపెనీ వారికి సమర్పించి మంజూరు చేసింది. ఈ నగదును ఖమ్మం పోస్టల్ సూపరింటెండెంట్ బి.రవికుమార్ నామిని అయిన రంగు ఉమారాణికి అందించారు. ఈ కారర్రయక్రమంలో పైనంపల్లి బ్రాంచ్ పోస్టు మాస్టర్ నారాయణరావు, అనీల్‌కుమార్, కోటేశ్వర్, పవన్‌కుమార్, ఎంపీటీసీ, సర్పంచ్, ఉప సర్పంచ్, దుమ్ముగూడెం గ్రామ సర్పంచ్ నాగేశ్వరరావు, పెద్దలు పాల్గొన్నారు.

## పోడుదారులందరికీ పోడు పట్టాలు ఇవ్వాలి

-టీపీసీసీ మెంబర్, జడ్పీటీసీ సున్నం డిమాండ్



ములకలపల్లి, జూలై 15 ప్రభాతవార్త :

పోడు సాగుదారులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని జడ్పీటీసీ, టీపీసీసీ సభ్యురాలు సున్నం నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని జగన్నాధపురంలో మిడియం రాణి నివాసంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 40 ఏళ్ల నుంచి పోడు సాగుచేస్తున్న పోడు భూముల సాగుదారులకు సమగ్ర సర్వే చేసి పంచాయతీ తీర్మానంతో హక్కుపత్రాలు ఇవ్వాలన్నారు. కొందరికి పోడు పట్టాలు ఇచ్చినా మిగిలిన వాళ్లకు కూడా ఇవ్వాలన్నారు. నియోజకవర్గంలో 60వేల ఎకరాల వరకు పోడు భూములు ఉన్నాయని ములకలపల్లి మండలంలో 23,875.19 ఎకరాలకు 6018 మంది పోడు భూములకు హక్కుపత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. అయితే మండలంలో 3216 ఎకరాలకు మాత్రమే పోడు పట్టాలు ఇచ్చారని, మిగిలిన వాటికి కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పామర్తి కృష్ణారావు, మండల మైనార్టీ అధ్యక్షుడు ఎండి.అంజుం, మండల ఓబీసీ అధ్యక్షుడు పుష్పాల హనుమంతు, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బూరుగుపల్లి పద్మశ్రీ, నాయకులు గుంటూరు ముత్తయ్య, పామర్తి వెంకటేశ్వరరావు, మిడియం రాజు, మాజీ ఎంపీటీసీ సున్నం లక్ష్మి, మిడియం రాణి, సున్నం సురేష్, ఊకె అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్షించిన ఎమ్మెల్యే వనమా



కొత్తగూడెం మున్సిపాలిటీ, ప్రభాతవార్త: కొత్తగూడెం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సమీక్షించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్, మున్సిపల్ కమిషనర్లు, ఆర్అండ్బీ, మిషన్ భగీరథ శాఖ అధికారులతో సమీక్షించారు. కొత్తగూడెంకు రూ.115 కోట్లు, పాల్వంచకు రూ.100 కోట్లు అబివృద్ధి పనులపై చర్చించారు. రోడ్లు, డ్రైన్లు అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అన్నారు. పాల్వంచ, కొత్తగూడెం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న సెంట్రల్ లైటింగ్ పనులను ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికగా పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్రావు, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, చుంచుపల్లి ఎంపీపీ బదావత్ శాంతి, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్పాషా, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ఆర్అండ్బీ డీఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ డీఈ మిషన్ భగీరథ డీఈ, ఏఈ, మున్సిపల్ డీఈలు, ఏఈలు, మున్సిపల్ మేనేజర్లు పాల్గొన్నారు.




## వైద్య సేవల్లో సింగరేణిదే అగ్రస్థానం

**- ఉద్యోగుల ఆరోగ్యంపై శ్రద్ధతో ప్రత్యేక మెడికల్ క్యాంపుల నిర్వహణ**

**- సింగరేణి భవన్లో మెడికల్ క్యాంపును ప్రారంభించిన డైరెక్టర్ (పా) బలరాం**

కొత్తగూడెం, జూలై 15 - ప్రభాతవార్త:



ఉద్యోగులు ఆరోగ్యవంతులుగా ఉంటే సంస్థ కూడా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని గనులు, కార్యాలయాల్లో కూడా ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని సంస్థ డైరెక్టర్ (పా) బలరాం అన్నారు. హైదరాబాద్ సింగరేని భవన్లో శనివారం ఏర్పాటు చేసిన మల్టీ స్పెషాలిటీ మెగా వైద్య శిబిరాన్ని ఆయన జీఎం కో ఆర్డినేషన్ సురేష్తో కలిసి ప్రారంభించారు. సంస్థ కోట్ల రూపాయలు వెచ్చించి వైద్య విభాగాన్ని ఆధునీకరించిందని, దాదాపు 120 సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల ద్వారా ప్రత్యేక సేవలు అందిస్తుందని అన్నారు. ఇంతేకాక గనుల వద్ద, కార్యాలయాల్లో కూడా ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించడం కోసం ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నామని అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని, కాబట్టి దాన్ని పరీక్షించుకోవాల్సిన బాధ్యత మనపైన ఉంటుందన్నారు. డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాలకోటయ్య, వైద్యులు పాల్గొన్నారు. సుమారు 500 మందికి వైద్యసేవలు అందించారు.

## జిల్లా కలెక్టర్కు ఘన స్వాగతం

కొత్తగూడెం, జూలై 15 - ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్గా బదిలీపై వచ్చిన కలెక్టర్ ప్రియాంక ఆల కు జిల్లా అధికారులు ఘన స్వాగతం పలికారు. తొలుత ఇల్లెందు అతిథి గృహానికి చేరుకున్న కలెక్టర్కు జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీపీఆర్వో శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో గన్యా, కలెక్టరేట్ పర్యవేక్షకులు అనంత రామకృష్ణ, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ నాగరాజు, చుంచుపల్లి తహసీల్దార్ వనమా కృష్ణప్రసాద్, ఇల్లెందు తహసీల్దార్ కృష్ణవేణి, సీసీ దినేష్లు మొక్కలు, పుష్పగుచ్చాలు అందించి పరిచయం చేసుకున్నారు.



## కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార కమిటీ కో చైర్మన్గా పొంగులేటి

చంద్రుగొండ, జూలై 15 - ప్రభాతవార్త:

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో చైర్మన్గా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నియమితులైన సందర్భంగా మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఎంపీపీ బానోత్ పార్వతి, వైస్ ఎంపీపీ నరుకుల సత్యనారాయణ, గానుగపాడు సహకార సంఘం అధ్యక్షుడు చెవుల చందర్రావు, పోకలగూడెం ఎంపీటీసీ గుగులోత్ మీనా, బెండాలపాడు ఎంపీటీసీ బొర్రా లలిత, దామరచర్ల ఎంపీటీసీ సంగోండి వెంకట కుమారి, పోకలగూడెం సర్పంచ్ నిరోషా, వెంకటయ్య తండా సర్పంచ్ గుగులోత్ బాలాజీ, మంగయ్య బంజర్ సర్పంచ్ గుగులోత్ సునీత, దామరచర్ల సర్పంచ్ లక్ష్మీపతి, తిప్పనపల్లి సర్పంచ్ ధరావత్ పార్వతి, గానుగపాడు సర్పంచ్ లలిత శివజ్యోతి, సీతాయిగూడెం సర్పంచ్ కీసరి శాంతమ్మ, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ భోజ్యా నాయక్, సారేపల్లి శేఖర్, గుగులోత్ బాబు, దారం గోవింద్రెడ్డి, కీసరి కిరణ్, కుమార్రెడ్డి, ఇంజం అప్పారావు, పొన్నెబోయిన బిక్షమయ్య, సాబీర్ హుస్సేన్, బానోత్ రాముడు, కేశవబోయిన నరసింహారావు, దరావత్ రామారావు, బొర్ర సురేష్; పులి సత్యనారాయణ, గుగులోత్ రాములు నాయక్, జీడిమళ్ల అనంతరెడ్డి, సంగొండి రాఘవులు, బానోత్ బాబులాల్, నెల్లూరు ప్రసాదరావు, నున్న వెంకటేశ్వరరావు, ద్రోణావలి చలపతిరావు, మచ్చ కుమార్, పసుపులేటి మంగయ్య, పసుపులేటి వెంకటేశ్వర్లు, గండారపు సీతయ్య, కనకం మహేష్, బన్నే నాగరాజు, గండారపు సీతయ్య, కనకం మహేష్, బన్నే నాగరాజు, కేసరి భద్రయ్య, చాపలమడుగు ప్రసాద్, ఆలకుంట్ల రామదాసు, నున్న కృష్ణయ్య, మండేపూడి వీరభద్రం, ఇస్లావత్ శంకర్, కాశీ విశ్వనాథం, బానోత్ కిషన్, నడ్డి రవికుమార్, బోగి సైదయ్య, బోగినిబోయిన కోటిరెడ్డి, అజ్గర్, గుగులోత్ లాలు, కిలారి సుదర్శన్, ఇనుముల వీరభద్రం, రామిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## నూతన కలెక్టర్ను కలిసిన టీజీవోస్ నాయకులు

కొత్తగూడెం, జూలై 15 - ప్రభాతవార్త:

జిల్లా కొత్త కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన ప్రియాంక ఆల ఐఏఎస్ను తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యవర్గం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడు సంగం వెంకటపుల్లయ్య, విజయ్కుమార్, వెంకటేశ్వరరావు, అబ్రహాం, శీలం శ్రీనివాసరావు, బి.గన్యా, కనకదుర్గ, రామకృష్ణలు కలిసి మొక్కను అందించారు. జిల్లా గెజిటెడ్ అధికారులు, ఉద్యోగులు తమకు పూర్తి సహకారాన్ని అందిస్తారని, జిల్లాని ముందు ఉంచడానికి తమ సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్కు తెలిపారు.

# ఇంకెన్నాళ్లు కిన్నెరసాని లీకులు

**- లీకేజీలు పూడ్చడానికి లక్షల్లో ప్రజాధనం వృధా**

**- 15 రోజులుగా ప్రజల పాట్లు**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



కొత్తగూడెం, జూలై 15 - ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ బసవయ్య ఆస్పత్రి ఎదురుగా గత 15 రోజులుగా కిన్నెరసాని పైప్లైన్ లీకేజీ జరిగి నీరు వృధాగా పోతుందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. శనివారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి కిన్నెరసాని లీకేజీ జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా కేంద్రంలో కిన్నెరసాని మంచినీటి పైప్లైన్ నిర్మాణం అస్తవ్యస్తంగా ఉందని, గత అనేకమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ లీకేజీల వల్ల వాహన చోదకులు, పాదచారులు, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సమస్యను పరిష్కరించకుండా ఈ నెపాన్ని మున్సిపల్ అధికారులు, నేషనల్ హైవే అధికారులు ఒకరిపై ఒకరు నెట్టి వేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కిన్నెరసాని మంచినీటి సరఫరా మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు లీకేజీలు, మరమ్మతుల పేరుతో కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని అన్నారు. ఎన్నో ఏళ్లుగా నిధుల దుర్వినియోగం అవుతుందే తప్ప సమస్య మాత్రం ఎంతకీ పరిష్కారం కావడం లేదని అన్నారు. కిన్నెరసాని మంచినీటి సరఫరా విషయంలో జిల్లా అధికారులందరూ పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ఈ లీకేజీ పాపం స్థానిక ఎమ్మెల్యే వనమాదేనని ఆరోపించారు. ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించే విషయంలో అవినీతి, అక్రమాలకు పాల్పడటం వల్లే ప్రజలు నీటి కష్టాలను ఎదుర్కొంటున్నారని అన్నారు. కేవలం కాంట్రాక్టర్లకు బిల్లులు దోచి పెట్టేందుకు ప్రతీ నెలా మరమ్మతుల పేరుతో లక్షల రూపాయల నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఇకనైనా అధికారులు లీకేజీ లేకుండా కిన్నెరసాని నీటిని సరఫరా చేయాలని, లేని పక్షంలో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను మమేకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్రావు, సాయి, కార్యదర్శులు మాలోత్ వీరు నాయక్, శనిగరపు నిరంజన్ కుమార్, కాటబోయిన చరణ్, తలగంపల రవి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

-ప్రధాన రహదారి డివైడర్లపై ఆహ్లాదమైన మొక్కలు పెంచాలి
-ప్రతి వార్డు పచ్చదనంతో నిండాలి
-మణుగూరు మున్సిపాలిటీలో పర్యటించిన ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా



**మణుగూరు, ప్రభాతవార్త, జులై 15 :**
మణుగూరు మున్సిపాలిటీ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్ని వార్డులు పచ్చదనంతో నిండాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు పట్టణంలో విస్తృతంగా పర్యటించి డ్రైనేజీలు, డివైడర్లు, కట్టువాగు, మొట్లవాగులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాన రహదారి డివైడర్లపై పిచ్చిమొక్కలు తొలగించి ఆహ్లాదమైన మొక్కలు పెంచాలన్నారు. అన్ని రకాల మొక్కలకు ట్రిమ్మింగ్ చేయాలని అన్నారు. మణుగూరు మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం రూ.25 కోట్లు అభివృద్ధికి నిధులు మంజూరు చేసిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అడపా అప్పారావు, ఎండ్ల శ్రీను, వట్టం రాంబాబు, యూసఫ్‌షరీఫ్, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, సాగర్‌యాదవ్, రమణ, బాబ్ జానీ, సృజన్, ఉమా, సూర్యం పాల్గొన్నారు.

## మల్లు భట్టి విక్రమార్కని కలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర సిఎల్పీ నేత మధిర నియోజకర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాద యాత్ర 109 రోజులు 1364 కిలోమీటర్ల పాద యాత్ర పూర్తి చేసుకుని మొదటి సరిగా గాంధీ భవన్‌కి విచ్చేసిన సందర్భంగా భట్టి విక్రమా ర్కని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్ర మంలో వీరితోపాటు టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరావు, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరావు, ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్య క్షులు, పీసీసీ సభ్యులు మహ్మద్ జావేద్, పీసీసీ సభ్యులు బాలసౌరి, పీపుల్స్ మార్చ్ పాద యాత్ర కన్వీనర్ బుల్లెట్ బాబు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, జిల్లా నాయకులు మద్ది వీరా రెడ్డి, పాలకుర్తి నాగేశ్వరావు, కందుల వీం బాబు, బచ్చలికూర నాగరాజు, యడవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నగర పాలక సంస్థ సహాయ కమిషనర్‌గా సత్యనారాయణరెడ్డి

**ఖమ్మంకార్పొరేషన్, ప్రభాతవార్త :**
హైద్రాబాద్ పరిధిలోని పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ గ్రేడ్ -2 కమిషనర్‌గా పనిచేస్తున్న బీ.సత్యనారాయణరెడ్డిని ఖమ్మం నగర పాలక సంస్థ సహాయ కమీషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వ కార్యదర్శి సీ.సుదర్శ న్‌రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం సహాయ కమిషనర్ బీ.మల్లీశ్వరి గతం లో ఎంపీడీవోగా పనిచేసి డిప్యూటేషన్‌పై ఖమ్మం నగర పాలక సంస్థ సహాయ కమిషనర్‌గా నియమితులయ్యారు. సత్యనారా యణరెడ్డిని ఖమ్మం సహాయ కమిషనర్‌గా నియమించారు.

## జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లికి సన్మానం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



గాంధీభవన్‌లో శనివారం జరిగిన యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమం, క్విజ్ కాంపిటీషన్, డోర్ టూ డోర్ క్యాంపెనింగ్ కార్యక్రమాలు ఖమ్మం జిల్లాలో విజయవంతంగా నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లా అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్‌ని జాతియ యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ కృష్ణ అల్లవారు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీల పరిధిలో డోర్ టు డోర్ క్యాంపెనింగ్ విజయవంతం చేయాలని కృష్ణ అల్లవారు కోరారు. ఈ కార్యక్రమంలో పాలేరు అసెంబ్లీ అధ్యక్షులు బొల్లం మహేష్, మధిర అధ్యక్షులు తూమాటి నవీన్‌రెడ్డి, కొత్తగూడెం అసెంబ్లీ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, ఖమ్మం అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొండూరి హృదయ్‌కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పైరవీలకు అధికారుల ప్రాధాన్యత



-ఐఎన్‌టీయూసీ మణుగూరు ఏరియా బ్రాంచి వైస్ ప్రసిడెంట్ వెలగపల్లి జాన్

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 15 :**
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పైరవీకారులకు అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నారని సింగరేణి కోల్ మైన్ లేబర్ యూనియన్(ఐఎన్‌టీయూసీ) మణుగూరు ఏరియా బ్రాంచి వైస్ ప్రసిడెంట్ వెలగపల్లి జాన్ అన్నారు. ఆయన శనివారం పీవీ కాలనీ ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సీటైప్, ఎంసీ క్వార్టర్స్‌తో పాటు ఏ క్వార్టర్స్ అయిన అధికారుల వద్ద పైరవీలు చేసి ఇప్పిస్తున్నారన్నారు. న్యాయంగా కార్మికులకు రావాల్సిన క్వార్టర్స్ ఇవ్వడం లేదని అనేక ఆంక్షలతో ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. పై అధికారులు పైరవకారులపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని వారికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టి.పెద్దనాగయ్య, బి.రాజలింగు, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌టీసీ సర్క్యూలర్ రిలీజ్ చేయాలి




**మణుగూరు, ప్రభాతవార్త, జులై 15 :**
సింగరేణి సంస్థ యాజమాన్యం 11 వేతన ఒప్పదంలో భాగంగా ఎల్‌టీసీ, ఎల్ఎల్‌టీసీ సర్క్యూలర్ వెంటనే రిలీజ్ చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) మణుగూరు ఏరియా బ్రాంచి సెక్రటరీ వి.వెంకటతర్నం డిమాండ్ చేశారు. ఆయన శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ వ్యాప్తంగా అనేక మంది కార్మికులు ఎల్‌టీసీ, ఎల్ఎల్‌టీసీ కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు.

ఈ సమావేశంలో టీవీఎంవీ ప్రసాద్, ఈశ్వర్‌రావు, రాంమూర్తి, లక్ష్మణ్‌రావు, ప్రభాకర్‌రావు, విల్సన్ రాజు, బిక్షపతి, బుచ్చిరెడ్డి, సుమన్, శివకుమార్, రామకృష్ణ, శ్రీనివాస్, ముజాఫర్ తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

-మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 15 :**
వర్షాలు వస్తున్నందున సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు పీహెచ్‌సీ నందు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, డాక్టర్ నిశాంత్‌రావు, సర్పంచ్‌లు బచ్చల భారతి, రజిత, జంపేశ్వరీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ గ్రేడ్ ప్రమోషన్ల పట్ల హర్షం

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 15 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఆరుగురు ఆపరేటర్లకు స్పెషల్ గ్రేడ్ ప్రమోషన్లు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం యాజమాన్యానికి, యూనియన్ల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తొలుత ఏరియా ఎస్వోటూ జీఎం బి.కృష్ణయ్యకు ప్రమోషన్ పొందిన ఆపరేటర్లు రిపోర్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ నాసర్ పాషా, ఆకారపు సమీంద్రాచారి, కొండా యాకయ్య, వత్సవాయి కృష్ణంరాజు, జి.కుమారస్వామి, కె.బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం




**మణుగూరు, పభాతవార్త, జులై 15 :**
తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం గ్రామపంచాయతీ కార్మికులు స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించి అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అక్కి నర్సింహారావు, కొడిశాల రాములు, ఎండీ గౌస్, గద్దల శ్రీను, రంగా, రాములు, సదానందం, వెంకటేశ్వర్లు, పాషా తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన జిల్లాలో కలెక్టర్‌గా విధులు నిర్వహించే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉంది

**- శనివారం సాయంత్రం 4.23 గంటలకు బాధ్యతలు చేపట్టిన కలెక్టర్**

**- అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన కలెక్టర్ ప్రియాంక ఆల**



**కొత్తగూడెం, జూలై 15 - ప్రభాతవార్త:**

గిరిజనులు అధికంగా నివసించే జిల్లాలో జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు సాయంత్రం 4.23 గంటలకు తన ఛాంబర్‌లో తొలి సంతకం చేసి నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అధికారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. పెద్ద జిల్లాలో కలెక్టర్‌గా పనిచేసే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు, లక్ష్యాల మేరకు అందరినీ సమన్వయం చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తానని అన్నారు. తాను పుట్టి పెరిగింది తెలంగాణలోనేనని, మన రాష్ట్రంలోనే కలెక్టర్‌గా పనిచేయడం చాలా సంతోషంగా ఉన్నట్లు చెప్పారు. గిరిజనులు అధికంగా నివసించే ఈ జిల్లా ప్రజలకు సేవలు అందించే అవకాశం రావడం సంతోషమన్నారు. విద్యాభ్యాసం రోజుల్లో చిన్నతనంలో స్నేహితులతో ఈ ప్రాంతానికి వచ్చానని, ఈ ప్రాంతం పట్ల సమగ్రమైన అవగాహన ఉందని అన్నారు. వైద్య విద్యనభ్యసించిన తాను ప్రజలకు సేవ చేసేందుకు సివిల్ సర్వీస్‌లోకి వచ్చినట్లు చెప్పారు. 2016 లో సివిల్స్ సాధించిన తాను భువనగిరి, జీహెచ్ఎంసీ హైదరాబాద్‌లో అదనపు కమీషనర్‌గా విధులు నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



### - కలెక్టర్ బయోడేటా...

డాక్టర్ ప్రియాంక ఆల 1987 జనవరి 6న జన్మించారు. మహారాష్ట్ర ఎంజీఐఎంఎస్‌లో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. పాఠశాల విద్యాబ్యాసాన్ని హైదరాబాద్ హబ్సిగూడలో ఉన్న జాన్సన్ గ్రామర్ స్కూల్‌లో పూర్తి చేశారు. 2016 బ్యాచ్‌లో ఐఏఎస్ పూర్తి చేశారు. భర్త డాక్టర్ మణిపాల్ కుమార్ పువ్వాల ఎంఎస్ ఫిజీస్, ఎఫీగెజ్ గాంధీ ఆస్పత్రిలో సర్జన్‌గా చేస్తున్నారు. ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుమార్తె మైరా, కుమారుడు కియాన్‌లు ఉన్నారు. భువనగిరి జిల్లాలో అసిస్టెంట్ కలెక్టర్‌గా పనిచేశారు. సేరిలింగంపల్లి జోన్‌లో జోనల్ కమిషనర్‌గా కూడా ఆమె విధులు నిర్వహించారు.






# బోనమెత్తిన స్మార్ట్ కిడ్జ చిన్నారులు

**బోనాలతో కనువిందు చేసిన చిన్నారులు, మహిళా టీచర్లు**

**పోతురాజు విన్యాసాలతో నేత్రపర్వంగా బోనాల ఊరేగింపు**

**ఖమ్మం విద్యావిభాగం, జూలై 05, ప్రభాతవార్త ః**





బోనాలతో పోతురాజుల విన్యాసాలతో స్మార్ట్ కిడ్జ పాఠశాల చిన్నారులు శనివారం కనువిందు చేశారు. తెలంగాణ సంస్కృతిలో ప్రధాన ఘట్టమైన బోనాల వెడుకను స్మార్ట్ కిడ్జ పాఠశాలలో నేత్రపర్వంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంప్రదాయంబద్ధంగా అలంకరించిన బోనాలను స్మార్ట్ కిడ్జ పాఠశాలకు తీసుకొని వచ్చారు. పాఠశాలలో బోనాలకు సాంప్రదాయకరంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనాలను నెత్తిన పెట్టుకున్న చిన్నారులు, మహిళా టీచర్లు నగరపు వీదుల్లో బోనాల ఊరేగింపు నిర్వహించారు. పోతురాజు విన్యాసాలు, డప్పు దరువులతో ఊరేగింపు నేత్ర పర్వంగా జరిగింది. చిన్నారులతో పాటు పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్ రాణి, మహిళా టీచర్లు బోనాలతో ఈ ఊరేగింపులో భాగస్వాములయ్యారు. సమీపంలోని దేవాలయంలో బోనాలతో మొక్కలు చెల్లించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ..... ప్రపంచంలోనే తెలంగాణ బోనాల వేడుకలను ప్రత్యేక స్దానం ఉందని తెలిపారు. తరతరాలుగా మన తెలంగాణలో బోనాల వేడుకలు ప్రాచీన కాలం నుంచి ఇంటింటా నిర్వహించటం జరుగుతుందన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల సంబురాలు ప్రతికలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్ రాణి, మహిళా టీచర్లు, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.



## కర్నాటి కృష్ణ పర్యవేక్షణలో కేబుల్ బ్రిడ్జి సర్వీసింగ్

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం నగర లకారం ట్యాంక్ బండ్‌పై నిర్మించిన కేబుల్ బ్రిడ్జి సర్వీసింగ్ శనివారం కార్పొరేటర్ కర్నాటి కృష్ణ ఆధ్వర్యంలో సర్వీసింగ్ జరిగింది. ప్రతి 3 నెలలకు ఒకసారి ఇంజనీరింగ్ నిపుణుల పర్యవేక్షణలో ఈ బ్రిడ్జికి సర్వీసింగ్‌ను టూరిజం డిపార్ట్మెంట్ డీఈ రామకృష్ణ, స్థానిక డీఈ సుమన్ చక్రవర్తి సారధ్యంలో హైదరాబాద్ నుండి శిక్షణ పొందిన వర్కర్స్ ఖమ్మం వచ్చి నిరంతరం బ్రిడ్జి రక్షణ కోసం అనువణువూ పర్యవేక్షిస్తూ పనులు చక్క పరుస్తున్నారని, దీనిలో భాగంగా శనివారం ఆరుగురు సిబ్బంది పనిచేసారని కార్పొరేటర్ కర్నాటి కృష్ణ తెలిపారు. ఖమ్మం నగర ప్రజలు ఈ లకారం బ్రిడ్జి నిర్భయంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ బ్రిడ్జి జిల్లా కేంద్రంలో ఉండటం మూలానా మంత్రి పువ్వాడ అజయ్, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, జిల్లా పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ్‌సురభి, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఈ ప్రాంత కార్పొరేటర్స్ కర్నాటి కృష్ణ, సరిపూడి రమాదేవి, ఆళ్ళ నీరీష, కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారని తెలిపారు.

# మానవ సేవే...మాధవసేవ




### మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు

**కరకగూడెం,ప్రభాతవార్తః**

ప్రజాసేవ కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకురావడం అభినందనీయమని మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు పేర్కొన్నారు.నిరుపేదలకు సేవ చేసేందుకు ప్రతీ ఒక్కరు ముందుకు రావాలి ఆయన అభిప్రాయ పడ్డారు..సికింద్రాబాద్‌కు చెందిన ప్రాణిక్ హీలింగ్ స్వచ్ఛంద సంస్థ ఆద్యర్యంలో ఆ సంస్థ సభ్యులు,గ్రామీణ వైద్యుడు షేక్ సోందుపాషా ఆద్వ ర్యంలో కరకగూడెం మండలం రేగళ్ల పంచాయితీలోని వలస ఆదివాసీ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు,నోట్ పుస్తకాలు,పలకలు,డ్రాయింగ్ కిట్స్,సోలార్ లైట్లు,పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు ముఖ్య అతిధిగా పాల్గొని 15ఏ చిన్నారులకు స్టేషనరీ వస్తువులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మానవసేవయే...మాధవసేవ ప్రతి ఒక్కరు విద్యార్థి దశ నుండే లక్ష్యాన్ని నిర్దేశించుకోని చదవాలి..ప్రిపరేషన్ ముఖ్యం కాదు..ఎలా చదవాలన్నదే ప్రధానం అని ఆయన అన్నారు..అలాగే వర్షాకాలం కావడం వల్ల గ్రామంలో ప్రతీ ఒక్కరు పరిసరాల శుభ్రతతో పాటు,వ్యక్తిగత శుభ్రతను పాటించి జబ్బుల బారీన పడకుండా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని,సూచించారు.

**పేదలకు సాయం చేయడమే ప్రాణిక్ హీలింగ్ సంస్థ లక్ష్యం :సంస్థ సభ్యులు సోందుపాషా**

నేటి సమాజంలో పేదలకు సాయం చేయడానికి ఎన్నో సేవాసంస్థలు ముందుకు వస్తున్నాయి.పేదలకు అండగా ఉండేంకు స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకంగా మారంది.పేద విద్యార్దులకు పుస్తకాలు,నోట్‌బుక్‌లు తధితర స్టేషనరి సామాగ్రి అందిస్తూ వారికి ఆత్మ విశ్వాసాన్ని పెంపొదిస్తున్నాయి.ఇంకొంతమంది దాతలు ముందుకు వచ్చి సేవ చేస్తే ఎంతో బాగుటుంది.వలస ఆదివాసీ ప్రజలకోసం ప్రాణిక్ హీలింగ్ సంస్థ ఆద్వర్యంలో కరకగూడెం మండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాము ఇంకా నిర్వహించేందుకు సంస్థ ఎప్పుడూ ముందు టుందని ఆయన అన్నారు.ఈ కార్య్రమలంలో ఏడూళ్ల బయ్యారం సీఐ బూరా రాజగోపాల్, కరకగూడెం ఎస్ఐ రాజారం,స్తానిక సర్పచ్ వసంతరావు,పోలీస్ సిబ్బంది.సంస్థ సభ్యులు ఫారుక్ తధితరులు పాల్గొన్నారు..

## పాల్వంచ మున్సిపల్ కమిషనర్‌గా స్వామి

**పాల్వంచ, జూలై 15 - ప్రభాతవార్త:**



పాల్వంచ పట్టణ మున్సిపాలిటీ కమిషనర్‌గా చింతా శ్రీకాంత్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో దమ్మాయిగూడెం నుంచి పాల్వంచ నూతన కమిషనర్‌గా ఏ.స్వామి బాధ్యతలు చేపట్టనున్నారు.




# 17న నిరసన దీక్ష విజయవంతం చేయాలి

**-యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు వి.వరలక్ష్మి**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 15 :

ఈ నెల 17న గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న నిరసన దీక్షను విజయవంతం చేయాలని యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు వి.వరలక్ష్మీ అన్నారు. ఆమె శనివారం మణుగూరులో నిర్వహించిన గురుకులాల స్పెషల్ క్యాంపియన్‌లో భాగంగా టీచర్లతో మాట్లాడారు. మణుగూరు, పినపాక గురుకులాలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అన్ని సమస్యల పరిష్కారించేందుకు ప్రభత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయుల సమస్యలపై నిర్వహించే నిరసన



దీక్షకు పెద్దఎత్తున ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ అధ్యక్షులు షేక్ మీరాహుస్సేన్, కారం సీతారామయ్య, ఇంద్రసేనారెడ్డి, తోట విజయలక్ష్మీ, వెంకన్న, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల అవగాహన

అశ్వాపురం,జులై15,ప్రభాతవార్త.



మొండికుంట ప్రాధమిక ఆరోగ్య ఉపకేంద్రం వైద్యబృందం ఆధ్వర్యంలో శనివారం మల్లెలమడుగు పంచాయతీలోని సవళ్ళగూడెం వాసులకు సర్పంచ్ కోడి కృష్ణవేణి సమక్షంలో సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌హెచ్‌పి ఇ దేవిమాట్లాడుతూ ప్రజలు మలేరియా, టైఫాయిడ్,డెంగ్యూ బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమలు వృద్ధిచెందకుండా పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలని, నీరు నిల్వ వుండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని,జ్వరం లక్షణాలు కనబడితే సమీపంలోని ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శించాలని తెలిపారు.ఈ కార ్యక్రమంలో ఎఎన్ఎంలు లలితకుమారి,నాగమణి ఆశావర్కర్లు లక్ష్మి,పూర్ణమ్మ సవళ్ళగూడెం గ్రామస్తులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి గౌతమీస్ఫూర్తి ఆర్ధికసాయం

అశ్వాపురం,జులై15,ప్రభాతవార్త.



గౌతమీనగర్‌లోని రెసిడెన్స్ వెల్ఫేర్ సొసైటీ కెజి స్కూల్‌లో ఆయాగా పనిచేస్తున్న కుసుమ కుమారుడు ముదిశెట్టి రఘు కాలేయ,కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ భద్రాచలంలోని ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు.ఆర్ధిక స్థోమతలేని ఆమె గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్‌ను ఆశ్రయించగా,స్పందించిన సభ్యులు బాధితుడి వైద్యచికిత్స కొరకు శనివారం కుసుమ బంధువుకు 15వేల రూపాయలు నగదు అందజేశారు.నగదు అందజేసిన వారిలో ఫౌండేషన్‌సభ్యులు కె సోమయ్య,ఎం ప్రదీప్ వున్నారు.

## మొండికుంట రామాలయానికి కందిమళ్ళ బ్రదర్స్ భారీవిరాళం

అశ్వాపురం,జులై15,ప్రభాతవార్త.



మొండికుంటలో నిర్మిస్తున్న రామాలయానికి ప్రవాస భారతీయులు, మొండికుంట వాస్తవ్యులు కీర్తిశేషులు కందిమళ్ళ రాఘవరెడ్డి కుమారులు సత్యనారాయణరెడ్డి, అంజిరెడ్డి భారీ విరాళం ప్రకటించారు. శనివారం వారు సర్పంచ్ మర్రి మల్లారెడ్డితో చరవాణిలో మాట్లాడి 10లక్షల 116రూపాయలను వారి తండ్రి జ్ఞాపకార్ధం త్వరలో వారి తల్లిగారైన మొండికుంటలోనే నివాసంవుంటున్న కందిమళ్ళ జానమ్మ చేతులమీదుగా చెక్కును అందజేయనున్నట్లు తెలిపారు.ఇప్పటికే మొండికుంట అభివృద్దిలో భాగస్వామ్యులుగా వున్న వారు రామాలయానికి భారీ విరాళం ప్రకటించడం పట్ల ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్,ఆలయ నిర్మాణ కమిటిసభ్యులు,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## పదవ రోజుకు చేరిన పంచాయతీ కార్మికుల సమ్మె

అశ్వాపురం,జులై15,ప్రభాతవార్త.



తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శనివారంకు పదవరోజుకు చేరింది.పంచాయతీ కార్మికుల సమస్యలపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి వీడి తక్షణమే పరిష్కరించాలని మండలంలోని 24పంచాయతీల కార్మికులు డిమాండ్ చేశారు.జీఓ ప్రకారం వేతనాలు చెల్లించాలని,ఇతర చట్టబద్ద హక్కులు,సౌకర్యాలు కల్పించాలని,పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు సవరించాలని,కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరుతూ సమస్యలతో కూడిన వినతిపత్రాలను స్థానిక ప్రజాప్రతినిధులకు అందజేశారు.

## కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న పాయం

మణుగూరు రూరల్,జూలై 15 ప్రభాతవార్త:

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్‌గా పొంగులేటి శ్రీనివాసరెడ్డిని నియమిస్తూ.. కాంగ్రెస్ హైకమాండ్ ఉత్తర్వులు జారీ చేయడంతో శనివారం పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు క్యాంప్ కార్యాలయంలో పాయం ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,పొంగులేటి అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి..కేక్ కట్ చేసి టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఉమ్మడి ఖమ్మం జిల్లా ముద్దు బిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనన్న మరెన్నో ఉన్నత పదవులు స్వీకరించాలని, ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిరావు,పుచ్చకాయల శంకర్,పిరినాకీ నవీన్ పార్టీ అభిమానులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాభిప్రాయ సేకరణ ప్రభుత్వం జరిపిన బూటకపు చర్య

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,ఐఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ శంకర్ నాయక్**

మణుగూరు రూరల్,జూలై 15 ప్రభాతవార్త:



8వ ఐటీసీ ప్లాంట్ విస్తరణలో భాగంగా పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ప్రభుత్వ బూటకపు చర్య అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,ఐఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం మణుగూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురిజాల గోపి అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ నాయక్ పాల్గొని మాట్లాడారు.. బూర్గంపహాడ్ సారపాకలో శుక్రవారం జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రతిపక్షాలను, కార్మిక నాయకులను పోలీసులు నిర్బంధంలో పెట్టడం దారుణమన్నారు. లాభాల్లో ఉన్న సింగరేణి సంస్థచే ఆంద్రలోఉన్న వైజాగ్ స్టీల్ ప్లాంట్ కొనుగోలుకి ప్రయత్నించిన తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్,ఐటిసి పేపర్ బోర్డ్‌ను ప్రభుత్వ పరం చేయాలని,సింగరేణి సంస్థతో కొనుగోలు చేయించి కార్మికులకు న్యాయం చేయాలన్నారు. పినపాక నియోజకవర్గంలో ఉన్న పేపర్ బోర్డ్‌లో గిరిజనులు, గిరిజనేతరులు ఎంతమంది పని చేస్తున్నారని ప్రశ్నించారు. ఇదే విషయంలో అవసరమైతే హైకోర్టును ఆశ్రయిస్తామన్నారు. పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి,మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి, భట్టి, పొంగులేటి, పొదెం వీరయ్య దృష్టికి తీసుకు వెళ్లి రాష్ట్ర నాయకత్వంతో కలిసి ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నేత గురిజాల గోపి,సతీష్‌రాజా,బూర్గుల కిరణ్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌కెటి..దాతృత్వం

మణుగూరు రూరల్,జూలై 15 ప్రభాతవార్త:

లయన్స్ క్లబ్ మణుగూరు ఆధ్వర్యంలో ఎస్‌కెటి వారి దాతృత్వంతో మణుగూరు మండల సుందరయ్యనగర్ నివాసి ఉద్యమకారుడు రఫీక్ పాష రెండు సంవత్సరాల క్రింతం క్యాన్సర్ వ్యాధితో పోరాడి మృతి చెందాడు. మృతుని తల్లి,కుటుంబం ఎలాంటి ఆదారం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకుని శనివారం లయన్స్‌క్లబ్ సభ్యులు వెంటనే స్పందించి రూ.1500 విలువ గల నిత్యావసర సరుకులు రఫీక్ కుటుంబ సభ్యులకు అందజేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎల్లవేళ్లలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు,మీరా హుస్సేన్, అడబాల, బి.వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ సేవయే...మాధవసేవ :డీఎస్పీ



కరకగూడెం,ప్రభాతవార్త:
ప్రజాసేవ కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకురావడం అభినందనీయమని డీఎస్పీ రాఘవేంద్రరావు పేర్కొన్నారు.నిరుపేదలకు సేవ చేసేందుకు ప్రతీ ఒక్కరు ముందుకు రావాలి ఆయన అభిప్రాయ పడ్డారు..సికింద్రాబాద్‌కు చెందిన ప్రాణిక్ హీలింగ్ స్వచ్ఛంద సంస్థ



ఆధ్వర్యంలో ఆ సంస్థ సభ్యులు,గ్రామీణ వైద్యుడు షేక్ సోందుపాషా ఆధ్వర్యంలో కరకగూడెం మండలం రేగళ్ల పంచాయితీలోని వలస ఆదివాసీ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు,నోట్ పుస్తకాలు,పలకలు,డ్రాయింగ్ కిట్స్,సోలార్ లైట్లు,పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు ముఖ్య అతిధిగా పాల్గొని 15ఏ చిన్నారులకు స్టేషనరీ వస్తువులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మానవసేవయే...మాధవసేవ ప్రతి ఒక్కరు విద్యార్థి దశ నుండే లక్ష్యాన్ని నిర్దేశించుకోని చదవాలి..ప్రిపరేషన్ ముఖ్యం కాదు..ఎలా చదవాలన్నదే ప్రధానం అని ఆయన అన్నారు..అలాగే వర్షాకాలం కావడం వల్ల గ్రామంలో ప్రతీ ఒక్కరు పరిసరాల శుభ్రతతో పాటు,వ్యక్తిగత శుభ్రతను పాటించి జబ్బుల బారీన పడకుండా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని,సూచించారు.

## పేదలకు సాయం చేయడమే ప్రాణిక్ హీలింగ్ సంస్థ లక్ష్యం : సోందుపాషా



నేటి సమాజంలో పేదలకు సాయం చేయడానికి ఎన్నో సేవాసంస్థలు ముందుకు వస్తున్నాయి.పేదలకు అండగా ఉండేందుకు స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకంగా మారింది.పేద విద్యార్థులకు పుస్తకాలు,నోట్‌బుక్‌లు తదితర స్టేషనరి సామాగ్రి అందిస్తూ వారికి ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయి.ఇంకొంతమంది దాతలు ముందుకు వచ్చి సేవ చేస్తే ఎంతో బాగుటుంది.వలస ఆదివాసీ ప్రజలకోసం ప్రాణిక్ హీలింగ్ సంస్థ ఆధ్వర్యంలో కరకగూడెం మండలంలో ఎన్నోఅభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాము ఇంకా నిర్వహించేందుకు సంస్థ ఎప్పుడూ ముందుటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏడూళ్ల బయ్యారం సీఐ బూరా రాజగోపాల్,కరకగూడెం ఎస్ఐ రాజారం,స్థానిక సర్పచ్ వసంతరావు,పోలీస్ సిబ్బంది.సంస్థ సభ్యులు ఫారుక్ తదితరులు పాల్గొన్నారు..

## కార్యకర్తల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటా : ఎమ్మెల్యే



ఇల్లెందు, ప్రభాతవార్త :
బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రమాదవశాత్తు మృతి చెందితే ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచించి పార్టీ ప్రమాద బీమా రూపొందించి వారికి ఆర్థిక సహాయం అందిస్తూ అండగా ఉంటున్నారని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ తెలిపారు. శనివారం ఇల్లెందు పట్టణంలోని 15వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త తివారి సాయికృష్ణ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయనకు బీఆర్ఎస్ క్రియాశీల సభ్యత్వం ద్వారా మంజూరైన రూ.2 లక్షల చెక్కును శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. పార్టీ కార్యకర్తల్ని కంటికి రెప్పలా కాపాడుకునేందుకు పార్టీ నిలిచిందన్నారు. పేద ప్రజలకు అండగా కేసీఆర్ నిలిచారని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతుబంధు, రైతుబీమా, 24 గంటల విద్యుత్తు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పింఛన్లు, మిషన్ భగీరథ, అలాగే అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ప్రజలే లబ్ది పొందే విధంగా పార్టీలకు అతీతంగా అన్ని వార్గల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పింఛన్లు, మిషన్ భగీరథ, అలాగే అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ప్రజలే లబ్ది పొందే విధంగా పార్టీలకు అతీతంగా అన్ని వార్గల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో ఆ వార్డు నాయకుడు రమేష్ పాల్గొన్నారు.

## రాజకీయాలకతీతంగా బీసీ కులాల వారికి రుణాలు ఇవ్వాలి

కామేపల్లి, జూలై 15 (ప్రభాతవార్త :
రాజకీయాలకతీతంగా బీసీ కులాల వారికి రుణాలు ఇవ్వాలని కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి శనివారం డిమాండ్ చేశారు. మండలంలో చేతివృత్తుల బీసీ కులాల కొరకు వ్యక్తిగతంగా రూ.లక్ష లోన్ కొరకు నమోదు చేసుకున్న అర్హత గల ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా రూ.లక్ష ఇవ్వాలని అన్నారు.అలా కాని పక్షంలో దశలవారీగా ఇచ్చే పక్షంలో గ్రామాలలో గ్రామ సభ ద్వారా గాని, లాటరీ ద్వారా గాని ఎంపిక చేయాలని, అలా కాని పక్షంలో ప్రభుత్వ నిబంధన ప్రకారం చేతి వృత్తి చేసుకునే నిరుపేదలకు, వితంతు మహిళలకు, వికలాంగులను మొదటి జాబితాలో ఎంపిక చేయాలని అన్నారు.ఆ విధంగా కాకుండా అధికార పార్టీ ఎమ్మెల్యే సూచించిన వ్యక్తులనే ఎంపిక చేస్తే పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ పక్షాన బీసీ లబ్దిదారులచే ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.ఆన్ లైన్ నమోదు చేసుకున్న చాలా మంది పేర్లు కూడా తొలగించారని వారి పేర్లను వెంటనే అర్హత గల జాబితాలో చేర్చాలని ఆయన కోరారు.




## తమను ఇబ్బందులకు గురి చేయడం సరికాదు

ఇల్లెందు, ప్రభాతవార్త :




తమకు చెందిన భూమి విషయంలో ఇబ్బందులకు గురి చేయడం సరికాదని ఇల్లెందు మండలానికి చెందిన జక్కుల పూలమ్మ ఆరోపించారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇల్లెందు మండలంలో గల భూమిని తాను గతంలో కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆ భూమి తనదేనని కొందరు బెదిరింపులకు పాల్పడటం జరుగుతుందని ఆరోపించారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేసి భూమిని తనకు అప్పగించాలని ఆమె కోరారు.

## జేకేలో నా భద్రత.. నా బాధ్యత పై అవగాహన



ఇల్లెందు, ప్రభాతవార్త :
సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న నా భద్రత.. నా బాధ్యత.. నా భద్రత.. నా కుటుంబ భద్రత అనే కార్యక్రమాన్ని శనివారం ఇల్లెందు ఏరియాలోని జేకే ఉపరితలగనిలో నిర్వహించారు. జీఎం సేఫ్టీ రీజియన్ కుమారస్వామి హాజరై పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ భద్రత ఇంటి వద్ద నుంచే ప్రారంభం అవుతుందని, మన సింగరేణి సంస్థ ఉద్యోగుల భద్రతపై అవగాహన పెంచుతుందని, ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం అనే స్ఫూర్తితో 2023 సంవత్సరాన్ని ప్రాణాంతక ప్రమాదాలు లేని సింగరేణిగా తీర్చిదిద్దాలన్నారు. ఉద్యోగుల పని స్థలంలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న సంస్థగా తీర్చిదిద్దడం సింగరేణీయుల గమ్యమని, నాభద్రతే నాకుటుంబ భద్రత అనే నినాదంతో ఉద్యోగులు పని స్థలాలలో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, గంతలో పొల్చుకుంటే సింగరేణిలో రోజురోజుకు ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం పడుతుందని, ప్రమాదాలు లేని సింగరేణిగా తీర్చిదిద్దడం కొరకు ప్రతి ఉద్యోగి తమ వంతు కృషి చేయాలన్నారు. అనంతరం అధికారులు, ఉద్యోగులందరూ కలిసి రక్షణ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం సేఫ్టీ గోపాలరాజు, గని మేనేజర్ పూర్ణచందర్, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, డీవైపీఎం శ్రీహరి, ఏరియా ఉపాధ్యక్షులు ఎస్.రంగనాథ్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



ఇల్లెందు, ప్రభాతవార్త :
కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ ఇల్లెందు ఏరియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆజాది కా అమృత్ మహోత్సవం ఉత్సవాలను పురస్కరించుకొని ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ ఆదేశాలతో సింగరేణి పాఠశాలలో శనివారం 123వ వారం కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల పూర్తయిన సందర్భంతగా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా ఆజాదికా అమృత్ మహోత్సవం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని తెలిపారు. వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జీఎం చేతుల మీదుగా తర్వాత అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.శ్రీనివాస్, ఎ.శ్రీనివాస్, బి.వీరన్న, ధనలక్ష్మి పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త
గత పదిరోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, పంచాయతీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అప్పిరెడ్డి, అశోక్‌లు అన్నారు. శనివారం రాష్ట్రకమిటీ పిలుపులో భాగంగా మహబూబాబాద్, కేసముద్రం, నెల్లికుదురు, గూడూరు మండలాల జెఏసి ఆధ్వర్యంలో సుమారు 400మంది కార్మికులతో ర్యాలీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేక నినాదాలు చేస్తూ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ క్యాంపు కార్యాలయానికి చేరుకొని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికులు గత పదిరోజులుగా సమ్మె చేస్తుంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం స్పందించ



కుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కరోనా కష్టకాలంలో గ్రామపంచాయతీ కార్మికులు ప్రాణదాతలు అని పొగిడిన కేసీఆర్, మోడీలు ఇప్పుడు వారిపై సవతితల్లి ప్రేమను చూపిస్తున్నారన్నారు. వారికి కనీస వేతనంగా రూ.26వేలు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని, పనిబారాన్ని తగ్గించాలన్నారు. అంతకు ముందు జరిగిన ర్యాలీకి బిజెపి రాష్ట్ర నాయకులు జాటోతు హుస్సేన్‌నాయక్, పార్టీ జిల్లా నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జయరాజ్, సుధాకర్, వీరన్న, వీరస్వామి, గోపి, మంగిలాల్ పాల్గొన్నారు.

**సమ్మెకు మున్సిపల్ ఎంప్లాయిస్ మద్దతు:**
గత కొన్నిరోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరం వద్దకు శనివారం మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా నాయకులు సింగు రమేష్ వెళ్ళి మద్దతు ప్రకటించారు. గ్రామపంచాయతీ వ్యవస్థ ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు స్వల్ప వేతనాలతో గ్రామీణ ప్రాంతాలలో ప్రజల అవసరాలను తీరుస్తూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందిస్తున్న పంచాయతీ సిబ్బంది గత పదిరోజులుగా సమ్మెచేస్తున్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. తెలంగాణ పంచాయతీకి అవార్డులు రావడం వెనుక వారి కృషి ఉందన్నారు. వెంటనే వెంటనే వారి సమస్యలు పరిష్కరించి వారికి ఉద్యోగభద్రత కల్పించాలని అన్నారు.

# హ్యాట్రిక్ ముఖ్యమంత్రిని చేయడం మీ వల్లనే సాధ్యం

*దమ్మపేటరూరల్,జులై 15 (ప్రభాతవార్త) :* అడగకుండానే సామాజిక ప్రజల స్థితిగతులను తెలుసుకొని వారికి అవసరమైన వ్యక్తిగత ఆర్థిక సహాయాలను చేయడంలో తెలంగాణ ముఖ్యమంత్రి దేశ విదేశాలలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించారని, అందుకే అడగకుండా ప్రతి ఇంట్లో ఉన్న ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ వంటి ప్రోత్సాహకాలను ఆర్థికంగా నేరుగా అందిస్తున్నారని స్థానిక అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందించారు.వీటి విలువ షుమారుగా 44 లక్షల పై చిలుకు ఉంటుందని స్థానిక అధికారుల వెల్లడి.



ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో ఆడబిడ్డలే ఆయనకు అండగా ఉండి మూడవసారి ముఖ్యమంత్రి చేయడం మీ భాద్యత గా గుర్తుంచుకోవాలని ఎంఎల్ఏ మెచ్చా కోరారు. ప్రతి ఇంట్లో వృద్దులకు ఫెన్షన్, వికలాంగులకు, ఒంటరి మహిళలకు,వితంతువులకు ఇలా వ్యక్తిగత ఆర్థిక సహాయాన్ని అందించేది కేవలం తెలంగాణ బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కటే అనే విషయాన్ని గుర్తుంచుకొని ముఖ్యమంత్రిని మరలా హ్యాట్రిక్ ముఖ్యమంత్రి గా చేయాలని కోరారు. చెక్కులు అందుకోవడానికి మండలంలోని పలు పంచాయితీలనుండి లబ్ధిదారులు తరలివచ్చారు. కార్యక్రమంలో తహశీల్దార్ స్వామి, యంపిడివో నాగేశ్వరరావు,వైస్ యంపిపి దారా మల్లిఖార్జునరావు,దమ్మపేట సర్పంచ్ ఉయ్యాల వెంకటేశ్వరరావు,ఉపసర్పంచ్ దారా యుగంధర్, మండల కో ఆప్షన్ సభ్యులు బుడే,పశువైద్యాధికారి మన్మంరమేష్‌బాబు, మందలపల్లి సర్పంచ్ మడివి దుర్గ, మల్కారం సర్పంచ్ రూప్‌సింగ్, పెద్దగొల్లగూడెం యంపిటిసి జలగం వాసుబాబు,తదితరులు ఉన్నారు.

# దమ్మపేటకు ఆంధ్రాబ్యాంకు ఉందా...? లేదా..?

### దమ్మపేట ప్రజలకు ఖాతాలు తెరిచేదే లేదంటున్న మేనేజర్

*దమ్మపేటరూరల్,జులై 15 (ప్రభాతవార్త) :* దమ్మపేట గ్రామంలోని ప్రజలు అత్యధిక శాతం వ్యవసాయం పై ఆధారపడిన వారే. మిగతా వారిలో అధిక శాతం ప్రజలు వ్యాపార వాణిజ్య లావాదేవీలతో నిత్యం బిజీ గా ఉంటుంటారు. వీరికి అందుబాటులో స్థానికంగా యస్‌బిఐ,డిసిసిబి,ఎపిజివిబి బ్యాంకులు నగదు లావాదేవీలకు అందుబాటులో ఉన్నాయి. ఆంధ్రాబ్యాంకు గా చెప్పుకోబడే నేటి యూనియన్ బ్యాంకు ఆంధ్రా సరిహద్దు ప్రాంతమైన వడ్లగూడెం గ్రామంలో ఉంది. ఇది పూర్తిగా దమ్మపేట మండలం కు చెందిన ఆంధ్రాబ్యాంకు. దీనిలో ఖాతాలు తెరవాలంటే అక్కడ ఉన్న ప్రస్తుత మేనేజర్ జి.వెంకన్న ససేమిరా కుదర దంటూ నూతన ఖాతాదారులను త్రిప్పి వెనకకు పంపిస్తున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయి. రెండురోజుల క్రితం దమ్మపేటకు చెందిన ఓ బాలిక తన చిన్నపాటి ఉద్యోగానికి వచ్చే ఐటి రిటర్న్స్ పొందడానికి యూనియన్ బ్యాంక్ సేవలు అవసరమై వడ్లగూడెం ఆంధ్రాబ్యాంకుకు



వెళ్ళింది. బ్యాంక్ సిబ్బంది సుమారుగా అర్ధగంట తర్వాత వచ్చి మీకు ఈ బ్యాంకులో ఖాతా తెరవడం కుదరదని సమాధానం ఇచ్చారు. ఖంగుతిన్న ఆమె తన పెద్దలకు విషయాన్ని తెలిపింది. సిబ్బందిని ప్రశ్నిస్తే ఏదైనా ఉంటే బ్యాంకు మేనేజర్‌ను సంప్రదించాలన్నారు.నేరుగా బ్యాంకు మేనేజర్‌ని ఖాతా క్రొత్తది ఓపెన్ చేయాలని బాలిక తండ్రి అడిగారు. అక్కడ కూడా ఇదే సమాధానం , మీకు ఇక్కడ బ్రాంచిలో ఖాతా తెరవడం కుదరదని అన్నారు. ఎందుకని ప్రశ్నించగా దమ్మపేటలో అనేక బ్యాంకులుంటే ఇక్కడకు వచ్చి ఎందుకు ఖాతా తెరవమని అడుగుతున్నట్లు...? అంటూ ప్రశ్నించారు. మాకు ఉన్న గ్రామాలకే సేవలు చేయలేక పోతున్నాము.. మళ్ళీ దమ్మపేట కు కూడా చేయాలా...? చేసే ప్రసక్తే లేదంటూ త్రిప్పి పంపించారు.

యూనియన్ బ్యాంకుల్లో ఎవరైనా ఎక్కడైనా ఖాతాలు తెరవచ్చుని, కాకపోతే లోకల్ ప్రూఫ్ ఖచ్చితంగా ఉండాల్సి ఉంటుందనేది తెలిసిన నియమం. దమ్మపేట పేరుతోనే వడ్లగూడెం ఆంధ్రాబ్యాంకు ఇప్పటికీ చెలామణిలో ఉంది. కానీ దమ్మపేట ప్రజలకు మాత్రం ఉపయోగంలో లేదు. చదువుకున్న వారికే అక్కడి సిబ్బంది సరైన సేవలు ఇవ్వడం లేదంటే ,ఇక నిరక్షరాసులను ఎంతగా వేధిస్తున్నారో అర్థం చేసుకోవచ్చుకదా. ఇక్కడి వ్యక్తికి కొత్తగూడెం, ఖమ్మం, భద్రాచలం, హైదరాబాద్,తదితర ప్రాంతాలలో బ్యాంకు ఖాతాలు ఉన్నట్లు తెలుస్తుంది. మరి ఇదే దమ్మపేట పేరుతో ఉన్న బ్యాంకులో దమ్మపేట కు చెందిన వ్యక్తికి సేవింగ్స్ ఖాతా తెరవడానికి మేనేజర్‌కు ఉన్న అభ్యంతరాలు ఏమిటో అర్థం గాని పరిస్థితి. దీనిపై ఉన్నత స్థాయి బ్యాంకు అధికారులు స్పందించి వెంటనే నిర్లక్ష్యంగా ఖాతాదారులతో వ్యవహరిస్తున్న బ్యాంక్ మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేని పక్షంలో నేరుగా ఆర్‌బిఐ అంబుడ్స్‌మెన్ కు వినియోగదారులు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



*దమ్మపేట, జూలై 15 (ప్రభాతవార్త):* మండలంలోని పలువురు లబ్ధిదారులకు మంజూరి కాబడిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగింది. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 44 మంది లబ్దిదారులకు ఆయన చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. మెచ్చా మాట్లాడుతూ కోట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ముఖ్యమంత్రి కెసిఆర్ దేశంలో ఎక్కడా లేని పథకాలు మన రాష్ట్రంలో అమలు చేస్తున్నారని అన్నారు. దమ్మపేట మండలంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా చెక్కుల రూపంలో సుమారు రూ.14కోట్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. వ్యక్తిగతంగా అండగా నిలిచిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అని రాబోయే రోజుల్లో మరలా మూడోసారి ఆయనను ముఖ్యమంత్రి చేయాలని అన్నారు. తద్వారా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ స్వామి, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, సర్పంచ్ ఉయ్యాల చిన్నవెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ దారా యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## గొత్తికోయ గ్రామాల్లో హెల్త్ క్యాంప్‌లు



*దమ్మపేట, జూలై 15 (ప్రభాతవార్త):* మండలంలోని పూసుకుంట, గుత్తి కోయ గుంపు గ్రామాల్లో శనివారం దమ్మపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యాధికారి దివాకర్ ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు చేశారు. జ్వర పీడితులను గుర్తించి రక్తనమూనాలు సేకరించారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గృహ సముదాయాల్లో దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు పాటించాలని, దోమ తెరలు వినియోగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బషీరుద్దీన్, హెచ్‌వి రత్నమ్మ, ఎఎన్ఎం డి లక్ష్మి, డి సునీత, ఆర్జా, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## ఏజెన్సీ భూమికి ధరణిలో బ్యాంకర్స్‌మార్టిగేజ్ సౌకర్యం కల్పించండి

*దమ్మపేట ఏజెన్సీ,జూలై 15, (ప్రభాతవార్త):*



ఏజెన్సీలో వ్యవసాయ రుణాలకు ధరణిలో బ్యాంకర్లకు మార్టిగేజ్ ఐచ్ఛికం కల్పించాలని రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు డా. పల్లా రాజేశ్వరరెడ్డిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతు బంధు అధ్యక్షుడు రావు జోగేశ్వరరావు కోరారు. హైదరాబాదులోని రైతు బంధు రాష్ట్ర కార్యాలయంలో పల్లా రాజశ్వరరెడ్డిని శనివారం రావు జోగేశ్వరరావు కలిశారు. ఫామాయిల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 23 ఏజెన్సీ మండలాలతో పాటు రాష్ట్రంలో పలు ఏజెన్సీ మండలాల్లో వ్యవసాయ రుణాలకు బ్యాంకర్లకు మార్టి గేజ్ అవడంలో సమస్య ఉందని, జోగేశ్వరరావు పేర్కొన్నారు. దీనిపై స్పందించిన రాజేశ్వరరెడ్డి నవీన్ మిట్టల్‌తో చరవాణి ద్వారా మాట్లాడి సమస్య పరిష్కరించాలని సూచించినట్లు జోగేశ్వరరావు తెలిపారు. జిల్లాలో ఖాళీగా ఉన్న రైతు బంధు మండల కో ఆర్డినేటర్‌ల నియామకాలు జరపాలని జోగేశ్వరరావు కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పల్లా ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేల సిఫారసుతో కొత్తవారిని త్వరలోనే నియమిద్దామని అన్నట్లు జోగేశ్వరరావు తెలిపారు.

## దున్నపోతు మీద వాన పడ్డ చందాగా ప్రభుత్వ తీరు



*దమ్మపేట, జూలై 15 (ప్రభాతవార్త):* గ్రామ పంచాయతీ కార్మికుల విషయంలో ప్రభుత్వ తీరు దున్నపోతు మీద వాన పడ్డ చందాగా ఉందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యార్లగడ్డ భాస్కరరావు పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె 10వ రోజు చేరుకున్న నేపథ్యంలో సమ్మె శిబిరంలో విన్నూత్న రీతిలో నిరసన తెలిపారు. చెడు వినకు చెడు మాట్లాడకు చెడు చూడకు అనే అంశంపై ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పుటప్పుడు ఎదురు మాట్లాడకూడదు, వారు చూసేటప్పుడు మనం చూడకూడదు వారు ఏమి మాట్లాడినా మనం వినపడనట్లుగా ఉండాలి అన్న రీతిలో నిరసన తెలిపారు. ఈ క్రమంలో యార్లగడ్డ మాట్లాడుతూ ఇది చూసైనా ముఖ్యమంత్రి కెసిఆర్ పంచాయతీ కార్మికుల న్యాయమైన హక్కులను అమలు చేస్తారని ఆశిద్దామని అన్నారు. నేటి 10రోజులైనా కనీసం ఎటువంటి చర్యలు లేవని కనీసం కార్మికుల వంక చూసిన నాధుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పట్టించుకోకుంటే మరో నాలుగు రోజులు చూసి కఠిన నిర్ణయాలు తీసుకుంటామని అన్నారు. ఇదిలా ఉండగా గ్రామ పంచాయతీ కార్మికులకు మల్కారం సర్పంచ్ రూప్‌సింగ్ భోజన సదుపాయం కల్పించగా కార్మికులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంకుపాక ధర్మ, గొర్రెపాటి బసవయ్య, మహేష్, ప్రభాకర్, సీతయ్య, ముత్యాలరావు, నాగార్జున, చెన్నారావు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు చిలకలగండి ఆలయంలో ప్రత్యేక పూజలు

*అశ్వారావుపేట రూరల్, జూలై 15 (ప్రభాతవార్త):* మండల పరిధిలోని వినాయకపురం గ్రామ శివారులో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో ఆశాడ మాస ఆఖరి ఆదివారం పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈక్రమంలో శనివారం దేవాలయ చైర్మన్ బీర్రం రమాదేవి, భక్త బృందం ఆధ్వర్యంలో అమ్మవారిని పలు రకాల కూరగాయలతో అలంకరించారు. ఈ క్రమంలో అమ్మవారు శాకాంబరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. అదే విధంగా ప్రత్యేక పూజలతో పాటు అమ్మవారి సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ బి సూర్య ప్రకాషరావు, అర్చకులు ఎం సాంబశివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు రోజుల పాటు గాంధీనగర్ రైల్వే గేటు మూసివేత



**కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 15**
డోర్నకల్-కొత్తగూడెం రైల్వే లైను పరిధిలో సింగరేణి మండలం గాంధీనగర ం వద్ద గల రైల్వే గేటును మరమ్మత్తుల దృష్ట్యా నాలుగు రోజులు మూసివేయనున్నట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం-ఇల్లందు ప్రధాన రహదారి మార్గంలో గల గాంధీనగరం రైల్వే గేటు ఈనెల 17 నుండి 20వరకు మూసివేయనున్నట్లు చెప్పారు దీంతో సంబంధిత ప్రయాణికులు కారేపల్లి మీదుగా ఇల్లందు ద్వారా ప్రయాణ సౌకర్యం ఉంటుందని చెప్పారు. ఇటీవల కాలంలో రైల్వే అధికారులు తరచుగా రైల్వే గేటు మరమ్మత్తులు చేస్తుండటంతో ఈ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత 6 నెలల కాలంలో మూడు నాలుగు పర్యాయాలు మరమ్మత్తుల పేరిట రైల్వే శాఖ గేటు మూసివేయడంతో వందలాది వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. రైల్వే అధికారులు గాంధీనగర్ , కారేపల్లి, ఇల్లందు రహదారి మార్గంలో రెండు ఫ్లై ఓవర్లు ఏర్పాటుచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# నూతనంగా రోడ్డు ఏర్పాటు



**కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 15**
సింగరేణి మండలం బాగ్యనగర్ తండా పంచాయతీ రెండో వార్డులో నూతనంగా మరం పోసి మెటల్‌రోడ్డును ఏర్పాటుచేసారు. ఈ రహదారి మార్గంలో సిసి లేకపోవడంతో బురద మయంగా మారి ప్రజలు పడుతున్న ఇబ్బందులను పంచాయతీ సర్పంచ్ దృష్టికి స్థానిక కుటుంబాల వారు తెలిపారు ఈ క్రమంలో సర్పంచ్ ప్రజల ఇబ్బందులను గుర్తించి వరద నీరు పోయే విధంగా కాలువ తీయడంతో పాటు ఎర్రమరంతో 150 మీటర్ల రహదారి ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల్ మాట్లాడుతూ ఈ రహదారికి సంబంధించి సిసి రోడ్డు వేసేందుకు ప్రతిపాదనలు పంపాలని త్వరలోనే ఈ మార్గంలో సిసి నిర్మాణం పూర్తిచేస్తామన్నారు. వర్షాకాలంలో వరదనీరు రహదారులపై ఉండకుండా సైడు కాల్వల ద్వారా దిగువ ప్రాంతాలకు పంపిస్తున్నామన్నారు. పంచాయతీలో కొన్ని రహదారి మార్గాలకు త్వరలోనే డ్రైయినేజి సౌకర్యం కల్పించటంతో పాటు పైపుల ద్వారా మురికినీరు పంపిస్తామన్నారు. సీజనల్ వ్యాదులు ప్రబలకుండా పంచాయతీకి ప్రజలు సహకరించాలని కోరారు. ప్రతి రోజు పంచాయతీ ట్రాక్టర్ ద్వారా తమ ఇళ్లలో ఉన్న తడిపొడి చెత్తలను ట్రాక్టర్‌లో వేసే విధంగా సహకరించాలని కోరారు మంగళ, శుక్రవారాల్లో దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు పాగింగ్ నిర్వహిస్తామన్నారు.

# ఓటరు నమోదు మార్పులను పారదర్శకంగా నిర్వహించాలి



**వైరా,జులై15,ప్రభాతవార్త:**
ఓటర్ల నమోదు మార్పులను పారదర్శకంగా నిర్వహించాలని వైరా, కొణిజర్ల తహశీల్దార్లు జగదీశ్వరప్రసాద్, డి.సైదులు అన్నారు. వైరాలోని రైతువేదికలో శనివారం వైరా నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి ప్రతిఒక్కరూ విధిగా ఓటు హక్కు పొందాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకపాత్ర అని చెప్పారు. ఓట్లు చేర్పులు మార్పులను బిఎల్‌వోలో పాటు ఇతర సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఓటర్ల తొలగింపు నమోదు నియమ నిబంధన ప్రకారం చేపట్టాలని, మృతి చెందిన వారు ఓట్లను వెంటనే తొలగించాలని సూచించారు. అదేవిధంగా ఓట్లపై వచ్చే అభ్యంతరాలపై సమగ్ర విచారణ నిర్వహించాలని ఆదేశించారు. ఓట్ల నమోదులో ప్రభుత్వ సిబ్బందితో పాటు రాజకీయ పార్టీ నాయకులు స్వచ్ఛంద సంస్థలు కూడా ప్రజలను చైతన్యవంతులు చేయాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో తనకు నచ్చిన వ్యక్తిని ప్రజాప్రతినిధిగా ఎన్నుకునే హక్కు ఒక్క ఓటుకు మాత్రమే ఉందని చెప్పారు. నియోజకవర్గవ్యాప్తంగా ఒక్క ఓటుకు మాత్రమే ఉందని చెప్పారు. నియోజకవర్గవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని త్వరగా విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. బిఎల్‌వోలు నమోదు చేసి ఓట్లపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్న రాజకీయ నాయకులు, అధికారులకు తెలపాలని కోరారు. అర్హులైన ప్రతిఒక్కరికి ఓటు హక్కు లభించేలా రాజకీయ నాయకులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తూమాటి శ్రీను, శారద, పలు రాజకీయ పార్టీల నాయకులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



**వైరా,జులై15,ప్రభాతవార్త:**
గ్రామపంచాయతీ కార్మికులు అనేక సంవత్సరాలుగా పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిపిఐ వైరా నియోజకవర్గ కార్యదర్శి కొణిజర్ల మాజీ జెడ్పిటిసి యర్ర బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత పది రోజులుగా న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని వైరా ఎంపిడివో కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేస్తున్న వారి వద్దకు వెళ్లి యర్ర బాబు వైరా సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావుతో కలిసి వెళ్లి సంఘీభావం తెలిపారు. అనంతరం యర్ర బాబు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాలు, రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారని ఉద్దేశనయంతో వీరిని తొలగించి కొత్త వారిని తీసుకోవాలనే ఆలోచనలో ప్రభుత్వం ఆలోచిస్తుందని వారు అన్నారు. అందరికీ పిఎఫ్, ఈఎస్ఐ గుర్తింపుకార్డులు ఇవ్వాలని ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి రాఘవరావు, ఏఐటియుసి జిల్లా నాయకులు గారపాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి నియామకం పట్ల హర్షం



**వైరా,జులై15,ప్రభాతవార్త:**
తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ కోకన్వీనర్‌గా పొంగులేటిని నియమించడం పట్ల వైరా పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. క్రాస్ రోడ్డులో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు పొంగులేటి నియామకం ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పొంగులేటి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తారని, ఇది మంచి శుభపరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, మిట్టపల్లి నాగి, దార్న రాజశేఖర్, చావల సొసైటీ అధ్యక్షులు షేక్ రహీం, నాయకులు ఫణితి సైదులు, పంది సైదులు, పోటు మధు, కొల్లి రమేష్, తిరుపతి శ్రీను, మచ్చా రామారావు, జాలాది రామకృష్ణ, ఐలూరి మోహన్‌రెడ్డి,ఇటికల మురళి, పాశం రవి, సాగినేని నాగేశ్వరరావు, సంగీపు వెంకన్న, కన్నెగంటి హుస్సేన్, మోదుగు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.




## మండలంలో విస్తృతంగా పర్యటించిన విజయాబాయి



**కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 15**
సింగరేణి మండలం లోని వివిధ గ్రామాలలో శనివారం వైరా కాంగ్రెస్‌నాయకులు బానోతు విజయాబాయి, కాంగ్రెస్ నేతలు విస్తృతంగా పర్యటించారు. గాంధీనగర్, విశ్వనాథపల్లిలో ముఖ్యనేతలను కలుస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. రహదారి మార్గాల్లో ప్రయాణిస్తూ చేలలో సాగు చేస్తున్న కూరగాయల తోటలను పరిశీలించటంతో పాటు పలువురు రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రా ష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల మంచి ఆదరణ లభిస్తుందన్నారు. రైతుల సంక్షేమం కోసం రూ. 2లక్షల ఋణమాఫీతోపాటు నిరంతరాయంగా ఉచితవిద్యుత్ ఇతర సౌకర్యాలను అమలు చేస్తుందన్నారు. ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలుచేసేది ఒక్క కాంగ్రెస్ పార్టీయేనన్నారు. గత 9 సంవత్సరాల కాలంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించామని రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలే గుణపాఠం చెప్తారన్నారు. గాంధీనగర్‌లో కాంగ్రెస్ నాయకులు కాపా సుధాకర్ ఇంటి పెరట్లో సేంద్రియ కూరగాయలను పరిశీలించారు ఎలాంటి రసాయనిక ఎరువులు లేకుండా సేంద్రియ ఎరువులతో పండించే కూరగాయల తోట యజమాని కాపా సుధాకర్‌ను అభినందించారు ప్రతి ఒక్కరైతు సేంద్రియ ఎరువులపై పండించే పంటలను ప్రజలకు అందిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమాలలో ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, ఎంపిటిసి ఈశ్వరీ నందరాజ్,గుగులోతు శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల వంటావార్పు



**కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 15**
సింగరేణి మండలం ఎంపిడివో కార్యాలయం ముందు గత 10 రోజులుగా సమ్మె చేస్తున్న పంచాయతీ సిబ్బంది శనివారం కార్యాలయం ముందు వంటావార్పు నిర్వహించి తమ నిరసనను తెలిపారు. కార్మికుల కుటుంబాలు సిబ్బంది అక్కడే వంటలు చేసుకుని భోజనాలు చేసారు. పంచాయతీ కార్మికులు చేస్తున్న సమె ్మకు మద్దతుగా మండల సిపిఎం కార్యదర్శి కె నరేంద్ర మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలనే అమలుచేయాలని కోరుతున్నా పట్టించుకోకపోవడం విచారకరమన్నారు కార్మికులకు పిఆర్‌సి ప్రకారం రూ. 19900లు ఇవ్వడంతోపాటు ఇతర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**కురవి, జూలై15, ప్రభాతవార్త**
గత పదిరోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యల పరిష్కార సాధన కోసం సమ్మె చేస్తున్నారని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక కార్యదర్శి ఎస్‌డి ఖాజా డిమాండ్ చేశారు. శనివారం పంచాయతీ కార్మికుల సమ్మెశిబిరానికి చేరుకొని వారికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లిఖార్జునరావు, సీతారామయ్య, బత్తుల వెంకన్న, సారయ్య పాల్గొన్నారు.

# విద్యార్థులు పుస్తక పఠనాశక్తి పెంపొందించుకోవాలి

## గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉమా మహేశ్వరరావు





సత్తుపల్లి, జూలై 15, ప్రభాతవార్త:

సత్తుపల్లి పట్టణంలోని పాత సెంటర్‌లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ ఆదేశాల మేరకు ఈనెల 10 నుండి 15వ వ తేదీ వరకు ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సత్తుపల్లి మండల పరిషత్ పాఠశాలో శనివారం ముగింపు వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పుస్తక పఠనాశక్తిని పెంపొందించుకునే అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆంగ్లంలో నాటకాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె చేస్తున్న నేపథ్యంలో పిల్లలకు భోజనం ఏర్పాటు విషయంలో ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థుల తల్లులు ముందుకు వచ్చి మధ్యాహ్న భోజనం వడ్డించిన సందర్భంగా తల్లులకు ఉపాధ్యాయ బృంధం, మరియు కొత్తూరు ఉమా మహేశ్వరావులు పసుపు, కుంకుమ, జాకెట్ పీసులు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ చిత్తులూరి ప్రసాద్, ఉపాధ్యాయులు నాగమణి, జయశ్రీ, నాగులమీర, అనీష్, సుమలత, ఏసు మణి, కరీమ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జేవీఆర్ ఓసీలో రక్షణపై అవగాహన ర్యాలీ



సత్తుపల్లి, జూలై 15, ప్రభాతవార్త:

జేవీఆర్ ఓపెన్ కాస్టు గనిలో రక్షణపై జనరల్ మేనేజర్ కె. గురవయ్య (రక్షణ) ఆదేశానుసారం శనివారం కొత్తగూడెం ఏరియా రక్షణ అధికారి ఎం. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మోటార్ సైకిళ్ల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జేవీఆర్ ఓసీ ఉద్యోగులు మోటార్ సైకిళ్లపై హెల్మెంట్‌లు ధరించి " నా రక్షణ నా బాధ్యత .... నా భద్రత, నా కుటుంబ భద్రత" అనే నినాదంతో మోటార్ సైకిళ్లపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం రక్షణ అధికారి వెంకటేశ్వరరావు ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ ద్విచక్రవాహనంపై ప్రయాణించే వారు తప్పని సరిగా హెల్మెంట్ ధరించాలని కోరారు. ఉద్యోగులు డ్యూటికి కాస్త ముందుగా బయలుదేరినట్లయితే క్షేమంగా చేరుకోవచ్చని, అదే ఆలస్యంగా బయలుదేరి వేగంగా ప్రయాణించడం వల్ల ఏదైనా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, దాని వల్ల మనపై ఆధారపడిన అమ్మ నాన్నలు, భార్య, పిల్లలు అనాథలుగా మారే అవకాశం ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పి. నర్సింహారావు, కాలరీస్ మేనేజర్ వీరయ్య, మేనేజర్ ఆపరేషన్ రాందాసు (రక్షణ అధికారి), సంక్షేమ అదికారి దేవదాసు ఉద్యోగులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు చేతన ఫౌండేషన్ సేవలు అభినందనీయం

## - ఎమ్మెల్యే సండ్ర, తాతా మధు






తల్లాడ, జులై 15, ప్రభాతవార్త

పేద విద్యార్థులకు చేతన ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయం అని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం శాసనమండలి సభ్యులు తాత మధుసూదన్‌లు కొనియాడారు. తల్లాడ మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న తల్లి లేదా తండ్రి, ఇద్దరు లేని విద్యార్థులకు, అర్ధ అనాధ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, నోట్ పుస్తకాలు, స్టేషనరీలను శనివారం తల్లాడ రైతు వేదిక ప్రాంగణంలో ఎమ్మెల్యే, తాత మధుసూదన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. చేతన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రవాస భారతీయులు రవికుమార్ వెనిగళ్ళ, రేణుక దంపతులు, అధ్యక్షులు వెనిగళ్ళ అనిల్, దాతల సహకారంలో సుమారు 150 మంది అనాధ, అర్ధ అనాధ విద్యార్థులకు విద్యా సామాగ్రి అందించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ చేతన ఫౌండేష్ కరోనా విపత్తు సమయంలో కూడా పేద విద్యార్థులకు చేయూతనందించడం, బసవతరకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ సహకారంతో మహిళలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, దూపాటి భద్రరాజు, డి. వెంకటలాల్, ఫౌండేషన్ బృందం దొడ్డా సీతారామయ్య, మాదినేని నరసింహారావు, చంద్రకాని నవీన్, షేక్ రషీద్, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

## పెరిక నాగేశ్వరరావును పరామర్శించిన మట్టా



తల్లాడ, జులై 15, ప్రభాతవార్త

గౌడ సంఘం ప్రముఖులు, నీలాద్రి ఆలయ కమిటీ డైరెక్టర్ అయిన పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి)ను శనివారం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ పరామర్శించారు. ఇటీవల నాగేశ్వరరావు అనారోగ్యానికి గురికాగా, హైద్రాబాద్‌లో చికిత్స పొంది ఇంటికి చేరుకోగా మట్టా ఆయన ఇంటికి వెళ్ళి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ టౌన్ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, దుండేటి వీరారెడ్డి, దొడ్డా శ్రీనివాసరావు, తాళ్ళ జోసఫ్, పొన్నం కృష్ణయ్య, ముత్తారెడ్డి, మొక్కా బసవయ్య, సరికొండ అప్పలరాజు, వడ్డే రామారావు, నాగయ్య, ఇమ్మనేని ప్రసాదరావు, చార్లెస్ పాల్గొన్నారు.

## జిపి కార్మికుల సమ్మెకు నాయకుల సంఘీభావం



తల్లాడ, జులై 15, ప్రభాతవార్త

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని తల్లాడ మండలంలోని గ్రామ పంచాయితీ కార్మికులు చేస్తున్న సమ్మె శనివారం 10వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా తెలంగాణ మున్సిపల్ కార్మికుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు మందా వెంకటేశ్వరరావు హాజరై జిపి కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపారు. కార్మికుల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించి, సమ్మెను విరమింపజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మద్దోజు శ్రావణ్‌కుమార్, మండల అధ్యక్షుడు ఓర్సు రమేష్, సిపిఐ రైతు సంఘం సభ్యులు నల్లమోతు వెంకటేశ్వరరావులు సంఘీభావం తెలపగా ఈ కార్యక్రమంలో ఎస్. శ్రీహరి, డి. కృష్ణ, కె. వెంకటేశ్వర్లు, ఎం. సైదులు, డి. వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, ప్రసన్నకుమార్, మురళి, బాబురావు, టి. వేలాద్రి, టి. శివ, లక్ష్మి, కార్మికులు పాల్గొన్నారు.




## తెలుగు క్రైస్తవ పరిరక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షులుగా మురళీ మోజస్



కల్లూరు, జులై 15, ప్రభాతవార్త

తెలుగు క్రైస్వ పరిరక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షులుగా మురళీమోజేస్‌ను ఎన్నుకున్నారు. హైదరాబాద్ ఎస్సార్ నగర్‌లో జాతీయ కమిటి ఆధ్వర్యంలో అధ్యక్షులు డాక్టర్ పిడుగు విజయ కుమార్ నియామకపత్రము అందించారు. మురళీమోజేస్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో డివిజనల్లో మండల కమిటిలు ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి, ఈ బాధ్యతను అప్పగించిన జాతీయ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. క్రైస్తవ పేద విద్యార్థులకు బుక్స్, పంపిణీ చేయటం, గ్రామాల్లో ఉచిత మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి ఉచితంగా మందులు అందించడం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. క్రైస్తవ హక్కులకై నిరంతరం పోరాటం చేస్తామని ప్రభుత్వం నుండి ఇచ్చే ప్రతి పథకాన్ని క్రైస్తవులకు అందేలా శక్తి వంచన లేకుండా కృషిచేస్తానని తెలిపారు. క్రైస్తవ ప్రజలు, ఈ దేశ క్షేమం కోసం, రాజుల కోసం, ప్రధానుల కోసం ప్రార్థించాలని కోరారు.

## వైద్యురాలిని అభినందిస్తున్న గ్రామీణ ప్రాంత ప్రజలు



కల్లూరు, జులై 15, ప్రభాతవార్త

మండల పరిధిలోని చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యురాలు తబసుం ఆధ్వర్యంలో ప్రతి నెలా ఐదు ఉచిత సాధారణ ప్రసవాలు జరుగుతూ ఉండటంతో వైద్యురాలిని,సిబ్బందినిచిన్నకోరుకొండి, పెద్దకోరు కొండి, చెన్నూరు, ఎర్రబోయినపల్లి, ముచ్చవరం, చంద్రుపట్ల పల్లె దవాఖా నాల పరిధిలో ఉన్న పేద మహిళలు, పేద ప్రజలుఅభి నందిస్తున్నారు. స్థానికంగా ఉండి అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సల హాలు,సూచనలుచేస్తూఉండటంతోపేదప్రజలమన్ననలను పొందుతున్నారు.

## కల్లూరు ఆర్డీఓ బదిలీ

కల్లూరు, జులై 15, ప్రభాతవార్త



కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి సీహెచ్. సూర్యనారాయణ కోదాడకు బదిలీ అయ్యారు. గత మూడు సంవత్సరాల నుండి డివిజన్ పరిధిలోని ఆరు మండలాలకు రెవెన్యూ, డబల్ బెడ్రూం, 58, 59 జీఓ పట్టాలు, దళితబంధు, పల్లె, పట్టణ ప్రగతి, మినీ స్టేడియం, గ్రామీణ క్రీడా ప్రాంగణ లు, కోవిడ్ 19 కేంద్రాలు, పర్యవేక్షణ, మున్సిపాలిటి ఎన్నికలు, పేదలకు భూ పట్టాలు, ఖాళీ డీలర్లకు పోస్టుల భర్తీ, కోవిడ్ సమయంలో సేవలందిస్తూ కోవిడ్‌ను ఎదుర్కొన్న అధికారి అని తదితర సేవలు అందించడంలో ప్రజల మన్ననలను, ఉన్నతాధికారులతో ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఉత్తమ అధికారి లాంటి సేవలు అం దించటంలో ఆర్డిఓ సూర్యనారాయణ ముఖ్యమైన పాత్ర పోషిస్తూ, ఎలాం టి అవినీతి అక్రమాలు లేకుండా నిజాయితీఅధికారిగా పేరు తెచ్చుకున్నారు.

## ఉచిత నోట్‌పుస్తకాల పంపిణీ

కురవి, జూలై15, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల, సూదనపల్లిలో రాష్ట్రప్రభుత్వం పంపిణీ చేసిన ఉచిత నోట్‌పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేసినట్లు ప్రధానోపాద్యాయులు ధరావత్ వెంకన్న తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు బలవర్ధకమైన ఆహారం అందుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల వంటా వార్పు

*నేలకొండపల్లి, జూలై 15 ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీ కార్మికులు అందరినీ పర్మినెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ సిబ్బంది అందరికి హెల్త్‌కార్డులు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు చేపట్టిన రిలే నిరవధిక సమ్మె శనివారం నాటికి పదవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులు నిరసనగా పిఎస్సార్ సెంటర్ నందు వంటా వార్పును నిర్వహించారు. అంతకు ముందు సమ్మె శిభిరాన్ని సందర్శించిన సిపిఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ



వర్కర్‌ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేసారు. గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు ఆయన తన మద్దతును, సంఘీభావంను తెలిపారు. అలాగే, సిపిఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, పాలేరు డివిజన్ కార్యదర్శి సివై పుల్లయ్య, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి జి.రామారావు, ఐఎఫ్‌టియు అనుబంధ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు, సిఐటియు మండల



కార్యదర్శి పగిడికత్తుల నాగేశ్వరరావు తమ మద్దతును, సంఘీభావం తెలిపారు. ఈ నిరవధిక సమ్మె శిభిరంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల గౌరవాధ్యక్షుడు షేక్.రహమతుల్లా, ఉపాధ్యక్షులు ములుగురి వెంకటేశ్వర్లు, కార్యదర్శి పొట్టపింజర బాబు, ప్రధాన కార్యదర్శి జార్జి, కోశాధికారి వాసిపల్లి అనిత, ప్రచార కార్యదర్శి ఎస్‌కే.మస్తాన్, సభ్యులు వంగూరి నాగరాజు, సుధాకర్, వీరబాబు, ఉస్మాన్, మామిడి వెంకటేశ్వర్లు, పగిడికత్తుల శ్రీను, అనూషా, పగిడికత్తుల జానమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చెట్లను కాపాడే నాథుడే లేడా...?

*- గ్రామాలలో ఇష్టానుసారంగా భారీ వృక్షాలు నరికివేతన-భారీ వృక్షాలే అక్రమార్కుల టార్గెట్-అడవి శాఖాధికారులు ఎక్కడ...?*

*ముదిగొండ, జూలై 15, ప్రభాతవార్త*

ప్రభుత్వం రూ. లక్షల, కోట్లు ఖర్చు పెట్టి తెలంగాణాను హరిత తెలంగాణగా మార్చే పనిలో ఉంటే అక్రమార్కులు మాత్రం 10 నుంచి 15సంవత్సరాల భారీ వృక్షాలను టార్గెట్‌గా చేసుకొని అక్రమ మార్గంలో భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. అది కూడా అడవి శాఖాధికారుల కనుసైగల్లోనే ఈ అక్రమ కలప రవాణా జరుగుతుందని ముదిగొండ మండల వాసులు ఆరోపిస్తున్నారు. మండలంలో ప్రధానంగా బాణాపురం , వల్లబి, పిమ్మ, న్యూలక్ష్మీపురం, వనం వారి కృష్ణాపురం, గ్రామాలలో అక్రమార్కులు భారీ వృక్షాలను



ఎంచుకొని రాత్రి సమయంలో రవాణా చేస్తున్నారని ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఈ అక్రమ రవాణాలపై అటవీ శాఖ కింద స్థాయి సిబ్బంది అమ్యామ్యాలు పుచ్చుకొని అక్రమార్కులకు సహకరిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. చెట్లను రక్షించాల్సిన అదికారులు గతంలో కూడా ఇలా అక్రమార్కులకు సహకరించినందుకు ఉన్నతాధికారులు వారిపై చర్యలు తీసుకోగా అధికారుల్లో మాత్రం ఎటువంటి మార్పు రాకపోవడం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చరిత్ర కలిగిన చెట్లను అక్రమార్కులపాలు కాకుండా అక్రమార్కులకు సహకారం చేసే అదికారులపై అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## వంగా కుటుంబానికి సండ్ర పరామర్శ



*పెనుబల్లి, జులై 15, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని వియం. బంజర్‌లో టీఆర్ఎస్ నాయకులు, ఆత్మ డైరెక్టర్ వంగా గిరిజ కుమారుడు బాల మురళి ఇటీవల బైక్ ప్రమాదంలో గాయాలపాలవ్వగా శనివారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బాల మురళీని పరామర్శించారు. బాలమురళియోగక్షేమాలను అడిగి తెలుసు కున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అక్కడకి పెద్ద ఎత్తున చేరుకున్న టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావే శమయ్యారు. ఈ కార్యక్రమంలో జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, మండల పార్టీ కార్యదర్శి భుక్యా ప్రసాద్, నీలాద్రి ఆలయ కమిటి మెంబర్ వంగా చిన్నపండు, వంగా చంద్రశేఖర్, పెనుబల్లి సర్పంచ్ తావూ నాయక్, మాజీ సర్పంచ్ మంగూ నాయక్, కొప్పుల చెన్నారావు, కోమటి ప్రసాద్, యలమర్తి శ్రీనివాసరావు, మరకాల చంటి, మరకాల వెంకటేశ్వరరావు, కొలికిపోగు వెంకటేశ్వరరావు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

**కామేపల్లి** ః పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమౌతుందని మండల అదనపు డాక్టర్ జి.శిరీష అన్నారు. ముచ్చర్ల ఆరోగ్య ఉప కేంద్రంలో శనివారం పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులకు సంబంధించి సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ అధ్యక్షతన నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు.

## ఆర్ఎఫ్ఎస్ ఆధ్వర్యంలో భోజనం పంపిణి



*పెనుబల్లి, జులై 15, ప్రభాతవార్త*

ఆర్ఎఫ్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రిలో వృద్ధులకు, పేషెంట్స్‌కి, రోడ్డు ప్రక్కన ఉండే వారికి, నిస్సాహాయకులకు భోజనం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ రవి మాట్లాడుతూ 2009లో సత్తుపల్లి వచ్చానని అప్పటి నుండి సత్తుపల్లిలో ఉంటూ అనేక పనులు చేసుకుంటూ ఆర్ఎఫ్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రారంభించానని, సంస్థ తరఫున కొన్ని వేల మందికి భోజనం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ, జేఎంఎఫ్ స్వచ్ఛంద సేవా సంస్థలు, మచ్చుల రవికుమార్, కోటమర్తి రవిబాబు, షేక్ బాజి, ప్రీతి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## పండితాపురం ఘటనలో మరో ఇరువురి అరెస్ట్

*కామేపల్లి, జూలై 15 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో ఇటీవల జరిగిన ఘటనలో మాజీ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బానోత్ నర్సింహానాయక్, జిల్లా బీసీ సంఘం నేత మేకపోతుల మహేష్ గౌడ్‌ను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం ఖమ్మం కోర్టుకు పంపించిన్నట్లు ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ శనివారం తెలిపారు.గత నెల 4న జరిగిన ఘటనపై బీఆర్ఎస్ వర్గీయులు చేసిన ఫిర్యాదు మేరకు కాంగ్రెస్ వర్గీయులు 15మందిపై కేసు నమోదు చేయడం జరిగిందని వారిలో ఇప్పటివరకు 14మందిని అరెస్ట్ చేయటం జరిగిందని తెలిపారు.మరొకరిని కూడా ఈ కేసులో అరెస్ట్ చేయాల్సి వుందని తెలిపారు.




## గ్రామ పంచాయితీ వర్కర్లను రెగ్యులర్ చేయాలి



*తిరుమలాయపాలెం, జూలై 15, ప్రభాతవార్త :*

గ్రామ పంచాయితీ వర్కర్లను రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో పంచాయితీ వర్కర్లు సుమారు 10రోజుల పాటు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతో మంది కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి వారిని రెగ్యులర్ చేయాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గ్రామాలు అభివృద్ధితో పాటు సుందరంగా ఉన్నాయంటే గ్రామ పంచాయితీ వర్కర్ల కృషి ఫలితమే అని ఆయన అన్నారు. కానీ పంచాయితీ వర్కర్లు సుమారు 10రోజుల నుంచి సమ్మెకు దిగటంతో గ్రామాల్లో ఉన్న పరిశుద్ధ్య పనులు పడకేశాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాల్లో వారిని నియమిస్తూ వారు ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులను కల్పించే దాంట్లో వారి పాత్ర ముఖ్యం. అలాంటి కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలని న్యూడెమోక్రసీ నాయకులు డిమాండ్ చేశారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ సాధనలో 10 వసంతాలు పూర్తి చేసుకున్న దాంట్లో గ్రామాల అభివృద్ధిలో వారి సేవలు అమోఘం. అది గుర్తించి వారిని వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, మండల నాయకులు పోలేపొంగు నాగయ్య, గొర్రెపాటి వీరస్వామి, బ్రహ్మచారి, రామనబోయిన శ్రీను, కుసుమా, మాల్సూర్, అడేపు నగేష్, డి శంకర్ గ్రామ పంచాయితీ సిబ్బంది ఎండి పాషా, మీగడ సైదులు, చంచు ఎల్లయ్య, బషీర్, రవి, మల్సూరు, జిల్లా ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంజనీకి సన్మానం

*నేలకొండపల్లి, జూలై 15 ప్రభాతవార్త:*



సిఎల్పీ నేత మల్లు భట్టివిక్ర మార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో మల్లు భట్టివిక్ర మార్కతో పాటు 1364 కిలో మీటర్లు కల్సి నడిచిన జిల్లా యువజన కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీని శనివారం హైదరాబాద్ లోని గాంధీభవన్ నందు యువజన కాంగ్రేస్ జాతీయ ఇంఛార్జ్ కృష్ణ అలివేరు శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రేస్ ఇంఛార్జ సురభి, సాగరిక, జిల్లా యువజన కాంగ్రేస్ నాయకులు సందీప్‌రెడ్డి, యడవల్లి సంతోష్, అశోక్, నవీన్‌రెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

## పొంగులేటి నియామకం పట్ల కాంగ్రేస్ శ్రేణులు ఆనందోత్సవాలు


*నేలకొండపల్లి, జూలై 15 ప్రభాతవార్త:*



టిపిసిసి ప్రచార కమిటి కోకన్వీనర్‌గా మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని అధిష్టానం నియామకం చేయడం పట్ల పిఎస్సార్ సెంటర్ నందు హర్షం వ్యక్తం చేస్తూ ఆనందోత్సవాలతో భాణాసంచా కాల్చుతూ సంభరాలు చేసుకున్నారు. స్వీట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాయపూడి నవీన్, చెరువు స్వర్ణ, చిలకల సీతారావమ్మ, లక్కం ఏడుకొండలు, మామిడి వెంకన్న, దొనకొండ రామకృష్ణ, షేక్.హుస్సేన్, మక్త్యాల రామకృష్ణ, బోయిన వేణు, వాక శ్రీనాధ్, పాకనాటి కన్నారెడ్డి, చింతపల్లి మట్టయ్య, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, శ్రీనాధ్, బండి రామారావు, దుంపల సుధాకర్, చిట్టా సైదారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ప్రియాంక ఆల

### - డాక్టర్ నుంచి కలెక్టర్ అయిన ప్రియాంక ఆల



**కొత్తగూడెం, జూలై 15 – ప్రభాతవార్త:**

ఇటీవల జరిగిన కలెక్టర్ల బదిలీల్లో భాంగా జిల్లా కలెక్టర్‌గా నియమితులైన ప్రియాంక ఆల శనివారం ఐడీవోసీలో నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. 2016 బ్యాచ్‌కు చెందిన ఆమె ఐఏఎస్‌లో 529వ ర్యాంకు సాధించారు. ప్రియాంక ఆల సొంత ఊరు రంగారెడ్డి జిల్లా ఉప్పల్. అమ్మానాన్న లోరా నారాయణ ఆయుష్ విభాగంలో అయుర్వేద డాక్టర్. అమ్మ సీసీఎంబీఏలో ఇంజనీర్. భర్త మణిపాల్ కుమార్ ఆయన మలాలప్రెడ్డి కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. చెల్లి శశాంక ఐఏఎస్ 2014లో సాధించింది. ప్రియాంక మహారాష్ట్రంలోని ఎంజే సేవాగ్రం మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ పూర్తి చేసి మళ్లీ పట్టుదలతో ఐఏఎస్ చదివి 2016లో 529వ ర్యాంకు సాధించి ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. యాదాద్రి భువనగిరి స్పెషల్ ఆఫీసర్‌గా చేసి హైదరాబాద్‌లో అడిషనల్ కమిషనర్‌గా పనిచేశారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్‌గా పనిచేస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చారు కలెక్టర్ ప్రియాంక ఆల. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించారు. ఆమె సమర్థవంతమైన పాలనలో నూతన జిల్లా రూపురేఖలు మారనున్నాయని పలువురు ప్రముఖులు చెప్పుకుంటున్నారు. శనివారం తన ఛాంబర్‌లో తొలి సంతకం చేసిన తర్వాత అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.



## విద్యా సంస్థల్లో ర్యాగింగ్‌ను నిషేధించాలి

### - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి

**కొత్తగూడెం లీగల్, జూలై 15 – ప్రభాతవార్త:**

విద్యా సంస్థలో ర్యాగింగ్‌ను నిరోధించేందుకు యాంటీ ర్యాగింగ్ పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని న్యాయమూర్తి జి.భానుమతి అన్నారు. ధన్వంతరి ఫార్మసీ కాలేజ్ సుజాతనగర్‌లో శనివారం విద్యా సంస్థల్లో ర్యాగింగ్ నిషేదం అనే అంశంపైన జరిగిన న్యాయ అవగామన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతీ కళాశాల ప్రాంగణం, నోటీస్ బోర్డులో ర్యాగింగ్ నిరోధక హెల్ప్‌లైన్ నంబర్, బోర్డును ఏర్పాటు చేయాలని చెప్పారు. కళాశాలకు నూతనంగా వచ్చే విద్యార్థుల పట్ల సీనియర్ విద్యార్థులు, కళాశాల యాజమాన్యం స్నేహభావంతో, వారిలో ఆత్మవిశ్వాసంను నింపేలా మెలగాలని అన్నారు. బహిరంగ ప్రదేశాలు, కళాశాల ప్రాంగణంలో ర్యాగింగ్‌ను నిలువరించేందుకు పోలీస్‌వారు ప్రత్యేక నిఘా పెట్టాలని అన్నారు. ర్యాగింగ్ భూతాన్ని తరిమికొట్టేందుకు సంబంధిత కళాశాల యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పురుషోత్తంరావు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ నిరంజన్‌రావు, బార్ జాయింట్ సెక్రటరీకాసాని రమేష్, న్యాయవాది లక్కినేని సత్యనారాయణ, జ్యోతి విశ్వకర్మ, నాగస్రవంతి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామకోటేశ్వరరావు, డాక్టర్ నాగరాజు, సుజాతనగర్ ఎస్సై తిరుపతిరావు, కొత్తగూడెం షీటీమ్ ఎస్సై రమాదేవి, న్యాయవాదులు సునంద, మెండు రాజమల్లు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ స్థలాన్ని కాపాడండి

### - అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయండి
### - కోర్టు తీర్పును ధిక్కరిస్తున్న రెవెన్యూశాఖ
### - కబ్జాదారుల కొమ్ము కాస్తున్న అధికారులు
### - న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు : వై.లక్ష్మీబాయి



**కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 15 – ప్రభాతవార్త:**

కుల సంఘానికి (ఎస్సీ కమ్యూనిటీ కోసం కేటాయించిన స్థలం) చెందిన భూమిని కబ్జా చేసి అక్రమంగా రిజిస్ట్రేషన్ పట్టాను చేయించుకున్నారని, ఆ ఇంటి పట్టాను రద్దు చేసి అందుకు కారణమైన అందరిపై చర్యలు తీసుకోవాలని మాదిగ కుల సంఘం సభ్యురాలు, మాజీ కౌన్సిలర్ వై.లక్ష్మీబాయి అధికారులను డిమాండ్ చేశారు. శనివారం కొత్తగూడెం గాజులరాజం బస్తీలోని ఆక్రమణకు గురైన కుల సంఘానికి చెందిన స్థలం వద్ద విలేఖరులతో వై.లక్ష్మీబాయి మాట్లాడారు. కమ్యూనిటీ స్థలంను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న బొప్పి రాజేశ్వరితో పాటు చేసిన అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు కమిటీ వేసి విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ కుల సంఘానికి చెందిన భూమిని కబ్జా నుంచి రక్షించాలని సంఘం సభ్యురాలు వై.లక్ష్మీబాయి అధికారులను డిమాండ్ చేశారు. కమ్యూనిటీ స్థలంను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న బొప్పి రాజేశ్వరితో పాటు చేసిన అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు కమిటీ వేసి విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేరశారు. తమ కుల సంఘానికి చెందిన భూమిని కబ్జా నుంచి రక్షించాలని, అక్రమంగా బొప్పి రాజేశ్వరీ పట్టాను రద్దు చేసి తిరిగి స్వాధీనం చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. కుల సంఘానికి చెందిన స్థలంను తిరిగి అప్పగించకపోతే తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల వదనద పోరానికి సిద్దమని హెచ్చరించారు. కుల సంఘంలో సభ్యురాలు కాని బొప్పి రాజేశ్వరి (భర్త కృష్ణ లేట్) ఎస్సీ కమ్యూనిటీ స్థలంను ఇల్లు లేకుండానే ఖాళీ స్థలంలో ఇళ్లు ఉన్నట్లు చూపించి అక్రమంగా రిజిస్ట్రేషన్‌ను చేయించుకుందని ఆరోపణలు చేశారు. 1985 నిరుపేద దళితులు సర్వే నంబర్ 143లో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని నివసించామని ఆ సమయంలో కే.శంకర్ గౌడ్ అనే వ్యకినత ఆ స్థలం తమదని కోర్టుకు వెళ్లినట్లు తెలిపారు. ఈ స్థలం తమదని 16 మంది దళితులపై కే.శంకర్ గౌడ్ కొత్తగూడెం సివిల్ కోర్టులో దావా వేశాడని ఆ కేసులో 9.2.1996లో దళితులకు అనుకూలంగా తీర్పును ఇచ్చిందని తెలిపారు. ఈ స్థలం ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని నివసించామని ఆ సమయంలో కే.శంకర్‌గౌడ్ అనే వ్యక్తి ఆ స్థలం తమదని కోర్టుకు వెళ్లినట్లు తెలిపారు. ఈ స్థలం దమని 18 మంది దళితులపై కే.శంకర్‌గౌడ్ కొత్తగూడెం సివిల్ కోర్టులో దావా వేశాడని, ఆ కేసులో 9.2.1996లో దళితులకు అనుకూలంగా తీర్పును ఇచ్చిందని అన్నారు. ఈ స్థలం విషయంలో కోర్టులో రాజేశ్వరి వేసిన దావాను కొట్టి వేసిందని, అయినా కోర్టును ధిక్కరించి కుల సంఘానికి చెందిన స్థలంలో అక్రమంగా రిజిస్ట్రేషన్ పట్టా చేయించుకొని ఇల్లు కట్టుకుందని, ఆ స్థలం కోసం ఏర్పాటు చేసిన కమిటీ సమయంలో ఆ రాజేశ్వరికి నిండా ఆరేళ్లు కూడా లేవు. ఈ బస్తీకి చెందనది కాదు. అయినా అలాంటిది ఆమెకు ఎలా స్థలం వర్తిస్తుందని ప్రశ్నించారు. అధికారుల చుట్టూ ఎంత తిరిగినా న్యాయం జరగలేదని అన్నారు. 20202 ఏడాది నుంచి తహసీల్దార్‌కు, ఆర్డీవోకు, కలెక్టర్లకు ఆ స్థలం ఎస్సీ కమ్యూనిటీ కోసం కేటాయించిందని ఎవరికీ రిజిస్ట్రేషన్ చేయవద్దని ఫిర్యాదు చేశామని అయినా తమకు న్యాయం జరగలేదని ఆరోపించారు. అధికారులు ఒక కుల సంఘానికి చెందిన స్థలం అని తెలిసినప్పటికీ ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని ప్రశ్నించారు. అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసి ఎస్సీ కమ్యూనిటీ కోసం స్థలం లేకుండా చేశారని, అలా చేసిన అధికారులను గుర్తించి ఉన్నతాధికారులు కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలని లేని పక్షంలో తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల వదనద ఆందోళనలతో తమ పోరాటంను కొనసాగుతుందని, న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఆమె హెచ్చరించారు.

ఈ విషయమై కొత్తగూడెం తహసీల్దార్‌ను వివరణ కోరగా...

తమకు ఇప్పటి వరకు ఆర్డీవో నుంచి ఎలాంటి లెటర్ రాలేదని, ఆ ల్యాండ్ విషయం ఆక్రమణకు గురైన విషయం గురించి కూడా తమకు ఎవరు ఫిర్యాదు చేయలేదని, ఒకవేళ ఎవరైనా ఆక్రమించినట్లు ఆధారాలు ఉంటే తమకు తెలియజేయాలని చెప్పారు.